1

నవతెలంగాణ
మహబూబ్‌నగర్

బుధవారం | ఏప్రిల్ 17, 2024 | www.navatelangana.com

నగదు పట్టివేత

నవతెలంగాణ - బాలానగర్.

బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మంగళవారంచెక్ పస్ట్ ఏర్పాటు చేయడంతో కర్నూలు జిల్లా డోర్నకల్ మండలానికి చెందిన లక్ష్మయ్య 59 వేల రూపాయలు హైదరాబాదు నుండి కర్నూలు వెళుతుండగా తనిఖీ చేయగా పట్టుబడ్డట్లు బాలానగర్ ఎస్ఐ త్రిపాజి తెలిపారు.



19న మహబూబ్‌నగర్‌కు ముఖ్యమంత్రి రాక

నవతెలంగాణ- బాలానగర్



మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డి నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా ఈనెల 19న ఉదయం 8 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాదు నుంచి జడ్చర్ల వరకు హెలికాప్టర్లో వస్తూ జడ్చర్ల నుంచి భారీ ర్యాలీగా నామినేషన్ వేయడానికి. తరలి రావాలని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలో నుంచి ఎంపీపీలు,జెడ్పీటీసీలు,మాజీ సర్పంచులు. బూత్ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు ఈ నామినేషన్ వేయడానికి అధిక సంఖ్యలో హాజరు కావలసిందిగా కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు నామినేషన్ వేస్తున్న సందర్భంగా మహబూబ్‌నగర్‌కు వస్తున్నట్లు ఆయన తెలిపారు.

వేడి పుట్టిస్తున్న ఎంపీ ఎన్నికలు

- రాజకీయ నాయకుల విమర్శలు ప్రతి విమర్శలు
- కేంద్రంలోని బీజేపీ పాలమూరుకు మొండి చెయ్యి
- అప్రజాస్వామిక విధానాలతోనే పాతాళంలోకి బీఆర్ఎస్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళ్ల కాలంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేతగాని బీఆర్ఎస్,బీజేపీలకు ఓటేయరాదని కాంగ్రెస్ నాయకులు నాయకులు పిలుపునిస్తున్నారు. కేంద్ర సైనిక పాఠశాల వచ్చినా... దాన్ని ఇక్కడ ఏర్పాటు చేయలేని దద్దమ్మలు ఆ పార్టీల నేతలని విమర్శించారు.పనులు మొదలు పెట్టిన పాలమూరు రంగారెడ్డిని పూర్తి చేయలేదు. నారాయణపేట కొడంగల్ ప్రాంతాలకు సాగు తాగునీటి అందించే ప్రాజెక్టు మొదలు పెట్టలేదు. పరిశ్రమలు, యువతకు ఉపాది వంటి ఏ పనులు చేయకుండా పాలమూరులో ఓట్లు ఎలా అడుగుతారని విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీలు సైతం అదే స్థాయిలో విరుచుక పడుతున్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలతో పాటు మరో 420 హమీలను అమలు చేస్తామని అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఓట్లడిగే నైతికత లేదంటున్నారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక సామార్థ్యం పెంపుదల కోసం ప్రతి మహిళకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. రెండు లక్షల రుణమాఫి, ఇందిరమ్మ ఇంటికోసం రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఇచ్చిన మాట అమలు చేయకుండా జిల్లాలో ఓట్లేలా అడుగుతారని కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ ఒక తాను ముక్కలే

జిల్లాలో ఇప్పుడు రెండు పార్టీల మద్యనే పోటీ నెలకొన్నది. ఒక వైపు కాంగ్రేస్ మరోవైపు బీఆర్ఎస్, బీజేపీలు ఉంటున్నాయనే చర్చ జరుగుతోంది. ఏ సభలో చూసినా.. బీజేపీ, బీఆర్ఎస్‌లు కాంగ్రెస్‌ను ఓడించాలని చెబుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీ లు ప్రత్యర్థుల్లా కనిపించడం లేదు. పార్లమెంటు ఎన్నికలు ఢిల్లీ రాజకీయాలతో ముడిపడి ఉన్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని వదలి కాంగ్రెస్‌ను ఓడించాలని చెప్పడం పట్ల పలు విమర్శలు వస్తున్నాయి. నాగర్‌కర్నూల్, పాలమూరు పార్లమెంటు ఎన్నికల్లో ఒక వైపు బీఆర్ఎస్, బీజేపీలు మరోవైపు కాంగ్రేస్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. మహబూబ్‌నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని డమ్మి చేసి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని రహస్య ఒప్పందం జరిగినట్లుగా తెలుస్తోంది. ఇక నాగర్‌కర్నూల్‌లో సైతం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గాకుండా అదే సామాజిక వర్గానికి చెందిన బీజేపీకి ఓటేసి గెలిపించాలని లోలోపల మంతనాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే బీఆర్ఎస్ నేత బీఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మన్నె శ్రీనివాస్‌రెడ్డిల పోటీ నామ మాత్రంగానే మిగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఆగస్టు 15వ తేదీ లోపు రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ నాయకులు ఒక వైపు ప్రకటిస్తుంటే... మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఓట్లు దండుకోవడానికే రుణమాఫి ప్రకటన అంటూ విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతున్నారు. 100 రోజులు దాటినా ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలో చెప్పాలని బీజేపీ ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వాలు పాలమూరు జిల్లాకు ఏమి ఒరగ బెట్టారని మళ్లీ మీకు ఎందుకు ఓటేయాలని కాంగ్రెస్ నాయకులు ఎదురు దాడికి దిగుతున్నారు. కాంగ్రెస్ ఎన్నికల శాంకారావం పేరుతో జనతార సభ మంగళవారం నుంచి పాలమూరు వేదికగా మొదలు కాగా బీఆర్ఎస్, బీజేపీలు సైతం ప్రచారాలను మొదలు పెట్టాయి. ఒక వైపు మండుటెండలు మరోవైపు ఎన్నికల ప్రచార కాక జిల్లా ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.

ఉడిత్యాలు పట్టబద్రుల దినోత్సవం

నవతెలంగాణ బాలానగర్



అంగ న్వాడి పాఠశాలలో ఉత్తీరులైన విద్యార్థులకు పట్టభద్రులు ఎంపికైనట్లు అంగన్వాడీ టీచర్ 2 మంగమ్మ తెలిపారు. బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల అంగ న్వాడి సెంటర్ రెండులో మంగళవారం విద్యార్థులకు పట్టభద్రులుగా అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు వారిని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నట్లు తెలిపారు. పాఠశాలలో మొత్తం 20 మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారని ఆమె తెలిపారు.

కాంగ్రెస్‌లోకి బీజేపీ, టీఆర్ఎస్ నాయకులు చేరిక

నవతెలంగాణ హన్వాడ

మండలంలో కాంగ్రెస్ పార్టీ లో బిజెపి నుండి టిఆర్ఎస్ పార్టీ నుండి మంగళవారం ఎమ్మెల్యే ఎం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తే ఎవరి స్థాయికి బట్టి వారికి అవకాశాలు కల్పిస్తామని అన్నారు కలిసికట్టుగా పనిచేసినప్పుడే విజయం సాధ్యమని అన్నారు పార్లమెంటు అభ్యర్థిగా వంశిచంద్ర రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగు వాసు కథాలి కృష్ణయ్య శ్రీనివాసులు తో పాటు పలువురు పాల్గొన్నారు

18న పెన్షనర్స్ సమావేశం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



18వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలోని పెన్షనర్సుల అందర్నీ సమస్యలు పరిష్కరించే విధంగా సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారం వచ్చిన వెంటనే ఉద్యోగులతో సమానంగా ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ చెల్లిస్తున్నారని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పెన్షనర్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం పెన్షనర్లకు బాగా తెలుసు అన్నారు. ఇంకా పెన్షన్ల సమస్యలు కొన్ని ఉన్నాయని ఈ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపే విధంగా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.ఈ సమావేశానికి జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. విలేఖల సమావేశంలో వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోని ఉద్యోగుల హక్కులకు రక్షణ

- ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఉద్యోగ సర్వస్ రూల్స్
- పీఆర్‌టీయూ మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి



మహబూబ్ నగర్ : భారతదేశం ఎంతో ప్రమాదంలో ఉందని ఉద్యోగులకు హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రక్షణ ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ పిఆర్టియు మాజీ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన పది సంవత్సరాల లో విద్యా రంగం వంద ఏళ్ళు వెనక్కి కి వెళ్లిందన్నారు . రాష్ట్రవ్యాప్తంగా600 మండల విద్యాశాఖ అధికారి పోస్టులు ఉండగా అందులో కేవలం 18 మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులుగా ఉన్నారని తెలిపారు. ఒక్కొక్క ప్రధానోపాధ్యాయుడికి నాలుగు నుండి ఐదు ఎం ఈ ఓలుగా ఇంచార్జి ఇచ్చారని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులు 20 ఉండగా అందులో ఒకటి మాత్రమే రెగ్యులర్ విద్యాశాఖ అధికారి ఉండడం విద్యా వ్యవస్థ పతనానికి సూచిక అని వారు తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 100 రోజులలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను పిలుచుకొని వారి సమస్యలు తెలుసుకొని మొత్తం పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.సమావేశంలో మాజీ పిఆర్టియు అధ్యక్షులు వెంకటరెడ్డి ,సాయిచందు పాల్గొన్నారు.

మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ వే

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి
- పాలమూరు జిల్లా అభివృద్ధి మా లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి వంశీచందర్ రెడ్డి

హన్వాడ : రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కింగ్ ఫంక్షనల్ లో అన్వాడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ర రెడ్డి ఎమ్మెల్యే ఏ న్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు అన్వాడ మండలం అభివృద్ధి జరగాలంటే పాలమూరు జిల్లాలో పరిశ్రమలు ఉపాధి అవకాశాలు పొందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి చేపట్టిన మూడు నెలలకే నాలుగు వేల కోట్ల పైచిలుకు నిధులు తీసుకొచ్చి శంకుస్థాపనలు చేశారని అన్నారు పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినందున రానున్న రోజుల్లో 54 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు తీసుకురావడానికి సిద్ధం చేశారని అన్నారు .కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి ఎంపీ వెంకటేష్ ఓ బీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ శ్రీకాంత్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ పిసిసి రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ మిథున్ కుమార్ రెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ లింగం నాయక్ కొండాపురం బాల్‌రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య, కంచి లక్ష్మణ్ రఘుపతి రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాజ్యాంగ హక్కులను హరిస్తూ... లౌకిక విలువలను పాతరేస్తున్న బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్ పిలుపునిచ్చారు.మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సాయి కృష్ణ పంక్షన్‌హాల్‌లో బీజేపీని ఓడించాలని కోరుతూ.. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల సభ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రశ్నించే గొంతుకలను నొక్కుతూ... అప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. మను ధర్మశాస్త్రాన్ని అమలు చేయడానికి అడ్డుగా ఉన్న రాజ్యాంగాన్ని మార్చడానికి అయినా.. బీజేపీ ప్రభుత్వం వెనకాడదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈదేశంలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వాటిని కప్పిపుచ్చడానికి రామ మందిరం వైపు ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఆయన అన్నారు. వామపక్ష ఉద్యమాల వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకానికి నిధులలో కోతలు పెట్టి నిర్వీర్యం చేస్తున్నారని ఆయన అన్నారు. నూతన చట్టాలు తెచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పోరేటు శక్తులకు తాకట్టు పెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ,రాములు, కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, చంద్రకాంత్, కురుమయ్య, కడియాల మోహన్,మాణిక్యరాజు, నవతెలంగాణ రీజియన్ మేనేజర్ కార్తీక్, నాయకులు రాజ్‌కుమార్, లక్ష్మయ్య నిర్సింహ, వేనుగోపాల్, ప్రశాంత్, భరత్, జగన్ సత్యం, నర్సింహ నవతెలంగాణ డెస్క్ ఇంచార్జ్ భాస్కర్, తధితరులు పాల్గొన్నారు.

దేశంలో మూడోసారి అధికారంలోకి వస్తే... రాజరిక పాలన

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు

దేశంలో మూడో సారి కాషాయి మూకలు అధికారంలోకి వస్తే... రాజరిక పాలన తప్పనిసరిగా ఏర్పాటు చేస్తారని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎ. రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి కృష్ణ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంటు ఎన్నికల సభను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పద్మ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ సంపద 90శాతం 10 మంది చేతిలో ఉంటే మిగితా సంపద 90 శాతం మంది చేతిలో ఉందన్నారు.మోడీ ప్రియ శిష్యుడు అదానీ చేతిలో పబ్లిక్ సెక్టార్ నిర్వీర్యం అవుతుందన్నారు. 80 కోట్ల మంది భారతీయులకు ఉచిత బియ్యం సరఫరా చేస్తామని చెబుతున్న మోడీ... అంత మంది పేదలు ఈ దేశంలో ఉన్నట్లే గదా అని ప్రశ్నించారు. ఆర్థిక వ్యవస్థ పెరిగితే బియ్యం ఉచితంగా ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. దేశంలో బొడ్రాయి పండగ, హనుమాన్ జయంతి శ్రీరామ నవమి వంటి పండగల సందర్బంగా కశాయి మూకల వికృత చేష్టలు పెచ్చురిల్లి పోతున్నాయన్నారు. మోడి విధానాలు ఎలా ఉన్నాయంటే చివరి రక్షక బటులు , బడి పంతుళ్లు సైతం గోసి కట్టుకొని విధులకు రావాలని హుకుం జారీ చేయడం దారుణమన్నారు. అందుకే అటు వంటి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని పిలుపు ఇచ్చారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మనువాద ముసుగులో బీజేపీ శ్రేణులు రాజ్యాంగాన్ని మార్చే యత్నం చేస్తున్నారని అటువంటి ప్రయత్నాలను లౌకిక వాదులుగా మనం అడ్డుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ పిలుపు నిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి దండలు వేసిన వారే ఆయన రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నలు చేయడం దారుణమన్నారు. బీజేపీకి 400 ల సీట్లు వస్తే... రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న కార్నటక ఎంపి అనంతకుమార్ హెగ్డే మాటలు ఇందుకు ఉదహరణలుగా చెప్పుకోవచ్చు అన్నారు.ముఖ్యంగా ప్రభుత్వరగ సంస్థలను నిర్వీర్యం చేసి బ్యాంకింగ్, బీఎస్ఎన్ఎల్, రైల్వే, పోస్టల్ వంటి అత్యంత ప్రాధాన్యత కల్గిన వాటిని ప్రయివేటు పరం చేసి కార్పోరేటు శక్తులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫి చేయడానికి ఊగిస లాడుతున్న కేంద్రం కార్పోరేటు శక్తులకు రూ. 25 లక్షల కోట్ల రుణాలను మాఫి చేయడాన్ని చూస్తుంటే ఈ ప్రభుత్వం ఎవరికి ఊడిగం చేస్తుందో మనకు తెలుస్తోందన్నారు. వ్యవసాయ చట్టాల పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్న మోడి ప్రభుత్వం స్వామినాథన్‌కమీషన్ నివేదిక ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

నిందితులపై చర్యలేవి

- అన్నసారం కృష్ణారెడ్డి,మన్యపు రెడ్డిలను కఠినంగా శిక్షించాలి.
- బాధితుల పై పెట్టిన కౌంటర్ కేసులను వెంటనే ఎత్తివేయాలి.
- కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, రాష్ట్ర అధ్యక్షుడు గురిమిల్ల రాజు డిమాండ్.



నవతెలంగాణ-గండీడ్/మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని మత్స్యకారుల భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.చక్రవర్తి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. మహబూబ్ నగర్ జిల్లా,గండీడ్ మండలం, పగిడ్యాల గ్రామానికి చెందిన బంటు రామాంజనేయులు (19) అదే గ్రామానికి చెందిన అన్నాసారం కృష్ణారెడ్డి వద్ద గత మూడు సంవ్సరాలుగా బోరు బండిపై పనిచేసేవాడని,ఈ మూడు సంవత్సరాలకు సంబంధించిన జీతము ఇవ్వలేదన్నారు.పైగా రామాంజనేయులుకు ఉన్న మూడు ఎకరాల భూమిపై బ్యాంకులో లోన్ లక్షన్నర,మొత్తంగా నాలుగు లక్షల రూపాయలు కృష్ణారెడ్డి దగ్గర ఉన్నాయని,ఈ మొత్తం డబ్బులను ఎగ్గొట్టడానికి రామాంజనేయులుపై డీజిల్ దొంగతనం నేపం మోపారు.అయినప్పటికీ బాధిత కుటుంబ సభ్యులు తిరిగి కృష్ణారెడ్డికి పదివేలు ఇచ్చినప్పటికీ,నాలుగు లక్షల డీజిల్ దొంగతనం చేశానాని ఒప్పుకోమని మన్యపు రెడ్డి మా ఇంటికి వచ్చి ఒత్తిడి, ఇబ్బందికి గురి చేయడంతో మానసిక ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి వెంకటమ్మ కన్నీరు మున్నీరయింది. ఉన్న ఒక్క కొడుకు చనిపోవడంతో తల్లికి బుక్కెడు బువ్వ పెట్టి దిక్కు లేకుండా చేసిన కృష్ణారెడ్డిని కఠినంగా శిక్షించాలని,పోలీసులు నేర,న్యాయ విచారణ సరిగ్గా జరపాలని సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు సరోజ డిమాండ్ చేశారు.యువకుడు చనిపోయిన ఆవేదనలో డెడ్ బాడీతో గ్రామ ప్రజలు నిందితుడు ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తే సర్ది చెప్పాల్సిన పోలీసులే ఇదే అదునుగా బాధితులపై కౌంటర్ కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. ఆ కేసులను వెంటనే ఎత్తివేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూలే అంబేద్కర్ సంఘం నాయకులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య , కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ గోవింద్,బహుజన శ్రామిక యూనియన్ నారాయణ పేట జిల్లా కోశాధికారి ఎర్ర కృష్ణ,ఉమ్మడి కోస్గి మండలం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కడంపల్లి వెంకటయ్య ,దళిత బహుజన ఫ్రంట్ నాయకులు చెన్నారం చెన్నన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెన్నచేడు వెంకటేష్,మహమ్మదాబాద్ మత్స్య సహకార సంఘం డైరెక్టర్ కేశవులు,ఎర్ర మోహనకృష్ణ ,కే కృష్ణప్ప మరియు బాధిత కుటుంబ సభ్యులు రామాంజనేయులు తల్లి వెంకటమ్మ కుమార్తెలు శ్రీశైల,లక్ష్మమ్మ,రామంజమ్మ. లాలయ్య ,కృష్ణయ్య ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

19న వంశీ నామినేషన్ కి రేవంత్ రాక

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజుల లోపే బీఆర్ఎస్ బిజెపి పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నారాయణపేట జన జాతర సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిప్పి కొట్టారని దేవరకద్ర శాసనసభ్యులు పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అమలు చేసి అంశాలను ప్రజలకు అర్థమయ్యే భాషలో ముఖ్యమంత్రి వివరించినట్లు వారు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతు పక్షపాతి అని ఆగస్టు 15 తారీకు లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని వారు వెల్లడించారు.రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న ముదిరాజులను అభివృద్ధి చేసే దశగా బీసీ డీ నుండి ఏ కు మార్చే ప్రక్రియను సీనియర్ న్యాయవాదుల చేత సుప్రీంకోర్టులో వాదించి సాధిస్తామన్నారు.ఈనెల 19వ తేదీన నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి కార్యక్రమానికి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రానికి వస్తున్నారని మెట్టుగడ్డ నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ కారణాలు మీటింగ్‌లో ఆయన ప్రసంగిస్తారని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో కాస్త అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి మీడియా బెనహర్ పాల్గొన్నారు.



7 నెలకి పుట్టిన శిశువు రక్షించిన వైద్యులు

- 75 రోజుల తర్వాత డిశ్చార్జ్ చేసిన సుశ్రుత ప్రజా వైద్యశాల



మహబూబ్ నగర్ : 7 నెలలకే పుట్టి అతి తక్కువ బరువు ఉన్న మగ శిశువును సుశ్రుత ప్రజా వైద్యశాల క్రిటికల్ కేర్ విభాగంలో 75 రోజులు ఉంచి ప్రాణాలను కాపాడినట్లు డాక్టర్ లలిత ప్రియాంక తెలిపారు. మంగళవారం డాక్టర్ ప్రతిభతో కలిసి డిశ్చార్జ్ అయిన శిశువును విలేకరులకు చూపించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ మాట్లాడుతూ మిడ్జిల్ మండలం లో పూజ, మహేష్ అనే దంపతులకు 7 నెలలకి మగ శిశువు పుట్టింది. కేవలం 825 గ్రాములతో ఫిబ్రవరి 2వ తేదీన మా హాస్పిటల్లో చేరినట్లు వారు వెల్లడించారు. మా దగ్గర ఉన్న ఆధ్యాత్మిక పిల్లల క్రిటికల్ కేర్ వైద్య యంత్రాలు సూపర్ స్పెషల్ డాక్టర్ల సహకారంతో 75 రోజులపాటు ఆ శిష్యుని అన్ని రకాల వైద్య సేవలు అందించి రక్షించామన్నారు. చేరినప్పుడు ఆశీస్సులు శ్వాస తీసుకోవడం చాలా కష్టంగా ఉండేది అన్నారు. ఐదు రోజులపాటు వెంటిలేటర్స్ ఉంచినట్లు వారు వెల్లడించారు. రెండు వారాలైన పాలుతున్న వెంటనే ఇతర సమస్యలు ముందుకొచ్చినట్లు వారు తెలిపారు. ఇక్కడ ఉన్న సాంకేతిక వైద్యం సహకారంతో చిన్నపిల్లల సూపర్ స్పెషల్ డాక్టర్ అనుభవంతో ఆ శిశువును ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తూ బరువు పెరిగే విధంగా కృషి చేశామన్నారు. మా దగ్గర ఉన్న అత్యధిక వైద్యం బిడ్డ తల్లి గర్భంలో ఎలా రక్షణ పొందుతుందో అలాంటి వైద్యం అందుబాటులో ఉందన్నారు.వైద్యం చేసే డాక్టర్లకు చుట్టుపక్కల వారి మద్దతు కూడా అవసరం ఉంటుందన్నారు.పిల్లలు పుట్టిన తర్వాత పెరిగి పెద్దయ్యేంతవరకు తల్లిదండ్రులు చుట్టుపక్కల వారు ఆ పిల్లలకు గోల్డెన్ జీవితం అందించవలసిన బాధ్యత ఉందని తెలిపారు. ప్రస్తుతం కేజీ ఎనిమిది గ్రాములు ఉన్న ఈ మగ శిశువును డిశ్చార్జి చేసినట్లు వారు వెల్లడించారు.

అభివృద్ధి కే పట్టం కడుదాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్రం లో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పట్టం కట్టాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా హన్వాడ మండల కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ దేశంలో అభివృద్ధి మరిచిపోయిందన్నారు.మత రాజకీయాలకు ఆజ్యం పోసే ప్రయత్నం చేస్తుంది అని ఆయన మండిపడ్డారు. ఉత్తర భారతదేశంలో బిజెపి ముగిసి పోయిన అధ్యాయం అని, బిజెపి సర్కారు నిర్వాహకం వల్ల శాంతి భద్రతలు లేవని , ఉద్యోగాలు లేక యువత ఎంతో నష్టపోయారని ఆయన చెప్పారు. అనంతరం బీజేపీ, బీఆర్ఎస్‌కి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఎపి మిథున్ రెడ్డి, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎన్‌పి వెంకటేష్, డీసీసీ కార్యదర్శి వేముల కృష్ణయ్య, ఆంజనేయులు, మహేందర్, వెంకటయ్య, మారేపల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, నవనీత, జేసిఆర్ పాల్గొన్నారు.

24 గంటల్లోపే అన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలి

నవతెలంగాణ - వనపర్తి

వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు అన్‌లైన్‌లో వివరాలు అప్లోడ్ చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన 242 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ పూర్తి స్థాయిలో ప్రారంభించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత 24 గంటల్లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు పంట అమ్మిన 48 గంటల్లో రైతులకు నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు ఎప్పటికప్పుడు వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు.గత మూడు సీజన్లకు సంబంధించి మిల్లర్లు కార్పొరేషన్ కు అందించాల్సిన 18వేల మెట్రిక్ టన్నుల పెండింగ్ ధాన్యాన్ని ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డీ.ఎస్.వో శ్రీనివాసులు, డీఎం ప్రవీణ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డీఆర్డీవో పీడీ, డీటీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో డీఎంహెచ్ వో తనిఖీ

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని రెండు నర్సింగ్ హోమ్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. జయచంద్ర మోహన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా సాధారణ కాన్పులు పెంచాలన్నారు. సెజీరియన్ కాన్పులు తగ్గించాలని సూచించారు. స్థానిక సుధానర్సింగ్ హోమ్‌లో మార్చి నెలలో సేజెరియన్ కాన్పులు 6, సాధారణ కాన్పులు 6, ఏప్రిల్ నెలల్లో సేజెరియన్ 4, సాధారణ కాన్పులు 2, సృష్టి ఆస్పత్రి మార్చి నెలాలో సేజెరియన్ 28, నార్మల్ 12, ఏప్రిల్ నెలలో సేజెరియన్ 5, నార్మల్ 11 కాన్పుపులు చేశారని ఈ సందర్భంగా ఆయనను తెలిపారు. గర్భిణీ స్త్రీలకు వ్యాయామం, మెడిటేషన్ ప్రతి రోజు చేయించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ జె మధు పాల్గొన్నారు.

అగ్నిమాపక ప్రమాదాలపై అవగాహన

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మంగళవారం ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణ సమీపంలో గల లోయర్ జూ రాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం దగ్గర మరియు ఆత్మకూరు పట్టణంలోని బహుళ అంతస్తులలో ప్రమాదాల నివారణ పై అగ్ని మాపక సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం అధికారి జే శ్రీనివాసరావు, సందీప్ కుమార్ రెడ్డి ,నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి పట్టణంలో 15వ వార్డు కు చెందిన కటిక మశు రామ్ మంగళవారం మరణించారు. బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి, మశు రామ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సురేష్, శ్రీను, ఆరీఫ్, శశాంక్, అశోక్ కుమార్, వార్డుకు చెందిన కటిక రమేష్, రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత సభ్యులుగా సిద్ధార్థ రెడ్డి ఎన్నిక

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని శిరిడి సాయి సేవా సమితి ట్రస్ట్ శాశ్వత సభ్యులుగా శ్రీ కొత్తకోట సిద్ధార్థ రెడ్డి ని ఎన్నుకున్నారు. సాయి మందిరం నందు మంగళవారం 24వ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 16న సమావేశమైన ట్రస్టు సభ్యులు మొదట గత జూన్ 13న స్వర్గస్తులైన దివంగత సభ్యులు మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం ప్రకటించి ,అనంతరం దయాకర్ రెడ్డి స్థానంలో సిద్ధార్థ రెడ్డిని నూతన శాశ్వత సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం శ్రీ శిరిడి సాయి మందిరం 24 సంవత్సరాలు పూర్తి చేసుకునీ 25 సంవత్సరంలోకి అడుగుడితున్న సందర్భంలో దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆయన సతీమని మాజీ శాసనసబ్యులు కే సీతదయాకర్ రెడ్డి,షిరిడిసాయిబాబా ను దర్శించుకున్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య స్టూడెంట్ల ప్రభంజనం

వనపర్తి : వనపర్తి పట్టణ సమీపంలోని చిట్యాల రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ స్టూడెంట్లు ఇటీవల జాతీయ స్థాయి లో ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటారు. వనపర్తి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బ్రాంచ్ నుంచి మొత్తం 158 మంది స్టూడెంట్లు ఈ టాలెంట్ పరీక్షలో పాల్గొనగా 132 మంది విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబర్చి వివిధ స్థాయిల్లో బహుమతులను సాధించారు. వారిలో ఆడెం మనస్వీ యాదవ్, గ్రాండ్ ప్రైజ్ (లెనెవో ల్యాప్ టాప్), బి.కార్తికేయ, ద్వితీయ బహుమతి (స్మార్ట్ వాచ్), వి. సంజన తృతీయ బహుమతి (స్మార్ట్ వాచ్) లతో ఇతర బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఒలంపియాడ్ విన్నర్స్ కు ప్రత్యేక బహుమతులతో పాటు గోల్డ్ మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ తమ స్కూళ్లలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వారిలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రైమరీ ఎడ్యుకేషన్ స్థాయిలోనే పోటీపరీక్షలను రాసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రాథమిక విద్య స్థాయిలోనే స్టూడెంట్లకు వివిధ రకాల పోటీ పరీక్షలను నిర్వహిస్తూ భవిష్యత్తు పోటీ పరీక్షలైనా ఐఐటీ, జేఈఈ మెయిన్స్, నీట్, ఎంబీబీఎస్ తదితర ఎంట్రెన్స్ లలో విజయం సాధించేందుకు ఇక్కడే పునాదులు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లెంపాటి శ్రీ విద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, కో ఆర్డీనేటర్ మధు, ప్రిన్సిపాల జవహర్ బాబు, డీన్ గోపి, సీ బ్యాచ్ ఇంచార్జ్ ప్రతీమ, ప్రైమరీ సెక్షన్ ఇంచార్జ్ దీపిక, పాఠశాల టీచింగ్ స్టాప్ పాల్గొన్నారు.

కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటా

పెబ్బేరు : కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలాల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం పెబ్బేరులోని వల్లపు రడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు రవి నామినేషన్ వేస్తున్నారని దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తారని, బిజినేపల్లి నుండి నడుచుకుంటూ 12 కి.మీలు వెళ్లి నాగర్ కర్నూల్ లో నామినేషన్ వేస్తున్నందున కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలి పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకొని గ్రామ కమిటీలు వేశారు. ఎంపీ ఎన్నికల్లో మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపి ంచడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ అక్కమ్మ, నాయకులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, బీరం రాజశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంకు ప్రమాదం

వనపర్తి : బిజెపి కేంద్రంలో మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని నాగర్ కర్నూలు పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి వనపర్తిలో పట్టణంలో మంగళవారం రాత్రి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి స్థానికేతరుడన్న ఆయన గతంలో రెండు సార్లు ఎంపీగా గెలిచి ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై నాగర్ కర్నూల్ లో బీఆర్ఎస్ ను ఓడించేందుకు చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని ఆరోపించారు. తనను ఎంపీగా గెలిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనై దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానన్నారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ హరిజనవాడ,రాజీవ్ చౌరస్తా,కాశీంనగర్ లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో మంగళవారం రాయగడ్డకు చెందిన కృష్ణ (45). తండ్రి బుచ్చయ్య నల్ల చెరువుల పడి మృతి చెందిన సంఘటన జిల్లాలో చోటు చేసుకున్నది. ఎస్ఐ రామరాజు కథన ప్రకారం ఈత కొరకని అన్నతమ్ముళ్ళు బావ, చెరువు దగ్గరికి వెళ్లి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు కృష్ణ అనే వ్యక్తి మరణించడం జరిగిందన్నారు. అతని శవం కోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు

ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాబోయే ఎన్నికల్లో కృషి చేయాలి

నవతెలంగాణ ఆత్మకూర్.

ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాబోయే ఎన్నికల్లో కృషి చేయాలని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలో మంగళవారం రాత్రి సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశి చంద్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు .కేంద్రంలో ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీని చూడాలని ,అదేవిధంగా పార్లమెంటు అభ్యర్థిగా వంశీచంద్రెడ్డిని చూడడానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.మనం ఏం చేస్తున్నామో మన ప్రభుత్వం ఏం చేస్తున్నది మన ముఖ్యమంత్రి ఏం చేస్తున్నది ప్రజలకు ప్రతి ఒక్కరికి తెలియ చెప్పాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి, టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ ,నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు నోడల్ అధికారులు సిద్ధంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పరవార్

నవ తెలంగాణ వనపర్తి : పార్లమెంటు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పార్లమెంటు ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) యం. నగేశ్ తో కలిసి నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. నోడల్ అధికారులకు కేటాయించిన విధులను నిబద్ధతతో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆర్.పి. యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్త ఓటర్ల దరఖాస్తులు పరిశీలించి ఓటరు జాబితా సిద్ధం చేయాలని, ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఓటరు జాబితాను జాగ్రత్తగా విడుదల చేయాలని తెలిపారు. ప్రతి ఒక అధికారి ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను మరోసారి ప్రతి పేజీని తప్పనిసరిగా చదవాలని సూచించారు. మే 3 నుండి 8వ తేదీ వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేశన్ సెంటర్లు, హెూమ్ ఓటింగ్ కు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. హెూమ్ వోటింగ్ కు సంబంధించి రూట్ మ్యాప్, భద్రత, రవాణా, పోలింగ్ సిబ్బంది వంటి ఏర్పాట్లకు పకడ్బందీగా ప్రణాళికలు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వీల్ చైర్, వాలంటీర్ ల ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అధికారులు ఎలాంటి పక్షపాతం, నిర్లక్షం లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సీ విజిల్, ఫిర్యాదుల స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమింపబడిన నోడల్ అధికారులు వారి విధులు జగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని, అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు.



మీడియా కు సంబంధించి పెయిడ్ న్యూస్ పై నిఘా ఉంచాలని తెలిపారు. ఈవీఎంల తరలింపు, అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, అందరు నోడల్ అధికారులు, సి.సెక్షన్ ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో కూలి, పని దినాలు పెంచాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు

వనపర్తి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కూలి రేట్ల తో పాటు పని దినాలను బీజేపీ ప్రభుత్వం పెంచుతుందా లేదా అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు ప్రశ్నించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు బుధవారం కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి, ఈదులబావి తండా గ్రామాలలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ప్రదేశాలకు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల ప్రదేశాలలో కూలీల సమస్యలను తెలుసుకొనగా, ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటివరకు ఉపాధి పనులను చేస్తున్న కూడా నేటి కి కూలీ డబ్బులు రాలేదని కూలీలు వాపోయారు. తమ కష్టమంత ఎట్టి కష్టం మాదిరిగానే ఉన్నదని, కనీసం పనిచేసిన వాటికి పే స్లిప్పులు కూడా రెగ్యులర్గా ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశాలలో మంచినీటి సౌకర్యం సరిగా లేదన్నారు. ఇంత తీవ్ర ఎండలు ఉన్న, త్రాగడానికి మంచినీళ్ల లేక పోయే, నేల గట్టిగా తెగబట్టే, ఇంత ఎండలో ఇంత గట్టి నేలలో పనిచేసిన కూడా, సమ్మర్ అలవెన్స్ అనేది కూడా లేకుండా పోయే, పనిచేసే పనిముట్లు మాయైనా, వాటి అరుగుదలకు వాటి పదు నులకు కనీసం రోజువారి 20 రూపాయల చొప్పున కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం చేసిన కష్టమైనా చట్టం ప్రకారంగా 15 రోజులకు కూడా ఇవ్వకుండా ఉన్నారు. తమ కూలీలను ఇన్ని కష్టాలకు గురి చేస్తున్నది ఏ మహానుభావ పాలకుడో తమకు తెలియకుండా ఉందన్నారు. మరి మీరైనా చెప్పండి కూలీ సంఘం నాయకుల్లారా అంటూ ఉపాధి పనికొచ్చిన 60 సంవత్సరాల మహిళ తమ బాధను తమ ఆవేదనను సంఘం నాయకులకు వివరించారు. ఉద్యోగం లేక ఉపాధి లేక కూలీ పనికి వచ్చిన మరొక యువకుడు సంఘం దృష్టికి తెస్తూ, పని చేసిన కూలి డబ్బులను, ఎంత జమ అవుతున్నావో , ఎంత డ్రా చేసుకుంటున్నామో, మెసేజ్ లికెందుకు పెట్టడం లేదో తెలపాలని, ఇందులో అంతర్యం ఏమిటో కూలీలకు తెలియడం లేదని అని అన్నారు. ఈ



సందర్భంగా పని ప్రదేశంలో వ్యవసాయ కూలీలను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి జల్లెడ మాదిరిగా తూట్లు పొడుస్తూ, కొట్లాడి సాధించుకున్న కనీస సౌకర్యాలను, బిజెపి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత, సమ్మర్ అలవెన్స్ లను బంద్ చేస్తోందన్నారు.మీ ప్రభుత్వాన్ని కూల్చే రోజులు దగ్గరవుతున్నాయని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు.

18నుంచి పార్లమెంట్ ఎన్నికల నామినేషన్

నవతెలంగాణ వనపర్తి

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఏప్రిల్ 18 నోటిఫికేషన్ తేది నుండి దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థుల నోటిఫికేషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఏప్రిల్ 18న నాగర్ కర్నూలు రిటర్నింగ్ అధికారి ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందనీ, వనపర్తి జిల్లా నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్నందున నామినేషన్ లు నాగర్ కర్నూలు జిల్లాలో రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. నామినేషన్ వేయదలచిన అభ్యర్థులు నేరుగా రిటర్నింగ్ అధికారికి గాని లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వనపర్తి జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ.ఎన్.సి నుండి వెనాచారి, త్రినాథ్, బీజేపీ నుండి వేంకటేశ్వర రెడ్డి, కుమార స్వామి, బి.ఆర్.ఎస్ నుండి సయ్యద్ జమిల్ , సీపీఐ(ఎం) పరమేశ్వరా చారి, యం.ఐ.యం నుండి రహీం, ఎన్నికల సెక్షన్ నుండి కిషన్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం : నిరంజన్ రెడ్డి

వనపర్తి : కేసీఆర్ హయంలో ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, బీడు భూములకు సాగునీరు అందిస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురంలోని పద్మశాలి భవన్ లో జరిగిన పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వనపర్తి జిల్లాను సస్యశ్యామలం చేసే గణపసముద్రం,బుద్ధారం రిజర్వాయర్లను ప్రారంభించిన ఘనత కేసీఆర్ దేనన్నారు.ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రాజెక్టు పనులు తక్షణమే పూర్తి చేసి, వచ్చే సీజన్ లో సాగునీరు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్‌ను ఓడించాలి :డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు.రాష్ట్రంలో కరువు వచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వ స్పందించడం లేదన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు,కళ్యాణ లక్ష్మి కింద ఆడ బిడ్డలకు తులం బంగారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.స్థానికేతరుడైన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గతంలోఎంపీ,ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంఛార్జి అభిలాష్ రావు, సీనియర్ నాయకులు ప్రత్యూష, స్థానిక ఎంపీపీ కృష్ణ నాయక్, జెడ్పిటిసి సామ్య నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతతత్వంతో ఓట్లు పొందాలని బీజేపీ ప్రయత్నం

- పెబ్బేర్ లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ పెబ్బేరు

ఓట్లు పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ విమర్శించారు. మంగళవారం పెబ్బేరు అంబేద్కర్ కాలనీలోని కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్ నివాసంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి వనపర్తి తుడి మేఘారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని కేవలం ఓట్లు దండుకునేందుకు మతతత్వాన్ని ముందుకు తీసుకొస్తారని సంపత్ కుమార్ విమర్శించారు. తెలంగాణలో టిఆర్ఎస్ పని అయిపోయిందని పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలవాలన్నారు. డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు రేవంత్ రెడ్డి ఏ విధంగా అమలు చేస్తున్నారో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడానికి ఐదు గ్యారంటీలను ప్రకటించిందని, అందుకు సంబంధించిన కరపత్రాలను వనపర్తి నియోజకవర్గం పెబ్బేరులో విడుదల చేస్తున్నామన్నారు. వనపర్తి ప్రజలు మేఘారెడ్డిని ఏ విధంగా అయితే గెలిపించారో పార్లమెంట్ అభ్యర్థిగా తనను అలాగే గెలిపించాలని మల్లు రవి కోరారు. వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇది వరకే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అదే విధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇటు తెలంగాణ, అటు భారతదేశం కూడా సుభిక్షంగా ఉంటుందని అన్నారు. మోడీ పదేపదే డబుల్ ఇంజన్ సర్కారు అంటారు మాదే డబల్ ఇంజన్ సర్కారు అని రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాది కూడా డబుల్ ఇంజిన్ సర్కారు అవుతుందని, డబుల్ ఇంజిన్ సర్కారు ను ఆశీర్వదించాలని కోరారు. మా ఎంపీ అభ్యర్థి మల్లు రవి ని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.గత ప్రభుత్వం ఓట్ల కోసం ప్రాజెక్టులో నీటిని వృధాగా వదిలి నీళ్ల ఇచ్చామని చెప్పి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రగల్బాలు పలికి ప్రభుత్వం మారె సరికి కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ల ఇస్తలేదని మా మీద దుమ్మెత్తి పోస్తున్నారు అని ఫైర్ అయ్యారు. కృష్ణా నదిలో ఉన్న నీటిని రైతులకు ఎలా ఇవ్వాలో మాకు తెలుసు అని, మేము కృష్ణా నదినీ పెబ్బేరు సంతను, గుడి భూములను కబ్జాలు చేసే వాళ్ళము కాదు అని ప్రజలకు సేవ మాత్రమే చేస్తామని అన్నారు. అంతకుముందు అభ్యర్థి మల్లు రవి అంబేద్కర్ కాలనీ రెండో వార్డులో నిద్ర చేసి మంగళవారం ఉదయం క్రీడా మైదానంలో వాకింగ్ చేసి బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ కార్యకర్తలతో టీ తాగారు. కర్రెమ్మ గుడిలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. సమావేశంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్ అక్కమ్మ కాంగ్రెస్ నాయకులు గంధం రాజశేఖర్ రంజిత్ కుమార్ వెంకటేష్ సాగర్ సురేందర్ గౌడ్ దయాకర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి యుగంధర్ రెడ్డి రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలానికి చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నా మాట వింటే కోటీశ్వరులవుతారు కాంగ్రెస్ వాళ్ళ మాట వింటే మోసపోతారు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ గాంధీనగర్ లో మంగళవారం నాడు బి ఆర్ ఎస పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నేను బీద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని వారి యొక్క కష్టసుఖాలు అన్ని నాకు తెలుసు అని మా తల్లిదండ్రులు కూడా మొదట్లో కూలి పని చేసుకునేవారని చదువు విలువ తెలిసిన వారు మా తల్లిదండ్రులను చదువులకు పంపించడం ద్వారా వారు టీచర్లుగా మారారని వారి పిల్లలమైన మేము ముగ్గురం ఇద్దరు మగ పిల్లలలో మొదటి వాడిని నేను ఐపీఎస్ చేశానని ఇంకొకతను ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడని మా సోదరి డాక్టర్గా పనిచేస్తుందని చదువు ద్వారానే అన్ని పొందవచ్చునని గతంలో నేను గురుకుల పాఠశాలను తీర్చిదిద్దడం జరిగిందని ఆ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల నైపుణ్యాలను తెలుసుకొని వారిని ప్రోత్సహించి చదువులో రాణించే విధంగా ప్రోత్సాహం చేయడం జరిగిందని ఈ గురుకులాల్లో చదివినటువంటి ఎంతోమంది ఉన్నత స్థితిలలో అమెరికాలో ఉద్యోగాలు చేస్తూ ఉన్నారని రాణి అనే అమ్మాయి 24 సంవత్సరాల అమ్మాయి సంవత్సరానికి 30 లక్షలు సంపాదిస్తుందని ఆయన అన్నారు నేను కేవలం ప్రజల పక్షాన పని చేసే వ్యక్తిని నా మాట వింటే కోటీశ్వరులు అవుతారని కాంగ్రెస్ వారి మాట వింటే మోసపోతారని వారు డబ్బులో పుట్టి పెరిగి నా వారని గతంలో ఎంపీగా పనిచేసి ఏ విధమైనటువంటి అభివృద్ధి చేయలేదని ప్రజల కష్టాలను తెలిసిన వ్యక్తి ని గెలిపించాలని చదువు ద్వారానే అన్ని సాధించవచ్చునని మీ పక్షాన పార్లమెంటులో మీ గొంతుకనవుతానని నిరుద్యోగుల కొరకు ఉపాధి అవకాశాలు ఏ విధంగా పొందాలో ప్రభుత్వం నుండి ఏ విధంగా మనం వాటిని అనుభవించాలో ప్రభుత్వం నుండి మనకు రావలసినటువంటి వాటిని మనం సంపూర్ణంగా పొందేందుకు నేను కృషి చేస్తానని ఆయన అన్నారు అనంతరం ముందుగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 10 సంవత్సరాలల కాలంలో కెసిఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అవన్నీ ఇప్పుడు మీ ముందు కనిపిస్తున్నాయని వేడుపడ్డ మన భూములు నేడు శ్యామలం అయ్యాయని చెరువులలో నీరు ఉండడంవల్ల నేడు బోరు బావులు నడుస్తున్నాయని ముందు చూపుగా ప్రజల అవసరాల నిమిత్తం చెరువులలో నీళ్ల నింపి ఉంచేవారమని ఆనాడు ప్రత్యేక చెరువు తో రిజర్వాయర్లలో చెరువులలో నీరు ఉండడం వలన నేడు ఆ నీటిని తాగుతున్నామని వాటిని



తీసుకురానట్లయితే నేడు మన మంచినీటి సమస్య తీవ్రంగా ఉండేదని మన పంటలు పండేవి కావని వారన్నారు రైతులు సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో కేసీఆర్ మన పంటలు సస్యశ్యామలంగా ఉండాలని ఉద్దేశంతో ఇవన్నీ చేశారని అభివృద్ధి కొరకు పాటుపడే వ్యక్తి కెసిఆర్ అని ఆయన బలపరిచిన వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ అని ఆయనను గెలిపించే బాధ్యత మాధవి ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ గంధం బాల పేరు గంధం పరంజ్యోతి ఉంగ్ల తిరుమల్ సురేందర్ కొమ్ము లక్ష్మి మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | ఏప్రిల్ 17, 2024 | www.navatelangana.com

పలకపల్లిలో ఎమ్మెల్యే బస్తి బాట



నవతెలంగాణ- అచ్చంపేట

మండల పరిధిలోని పలకపల్లిలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ బస్తీబాట నిర్వహించారు. అన్ని వీధుల లో తిరుగుతూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అంతర్గత రోడ్లమీదకి మురికి నీరు రాకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వాటర్ ట్యాంకులను, ఇంటింటి కుళాయిలను మరమ్మత్తులు చేయిస్తామన్నారు. గ్రామానికి కావలసిన మౌలిక వసతులు కల్పించడానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక మండపం నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య ఉన్నారు.

ఆలయంలో రాములవారి కళ్యాణం



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ అలర్మేల్ మంగా సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సదర్భంగా బుధవారం శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా జరపనున్నట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి సిహెచ్ రంగారావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

పార్టీ మారిన వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాం



నవ తెలంగాణ- వంగూరు

గత పది సంవత్సరాల కాలంలో పదవులు అనుభవించి గొప్పగా స్పీచ్ లిచ్చి ముందు వరసలో కూర్చొని జెండా మోసి ఒడిదిడుగులను ఎదుర్కొని నిలబడ్డ కార్యకర్తలను కాదని మోసం చేస్తూ గతంలో ఎమ్మెల్యేకు సూచనలు ఇస్తూ కూడి ఎడమ భుజంలా ఉన్న మండల పార్టీ అధ్యక్షులు మారడం ఎంతవరకు సమంజసం అని బీఆర్ఎస్ కార్యకర్తలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఈ సందర్భంగా కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు తెలిపిన అభిప్రాయాల ప్రకారంగా సొంత ఆస్తులను కాపాడుకోవడం కోసం, పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టు బిల్లులు పోతాయని బెంగతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నాయకులు చేరవలసిన అవసరం లేదని చెప్పినప్పటికీ కూడా సిగ్గు తప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారని, చేరే వారికే ఉండాలని కొందరు కాంగ్రెస్ నాయకులు చేశారు. ఏదేమైనాప్పటికీ వంగూరు మండల ప్రజలు అభివృద్ధి చెందారని ఉద్దేశంతో బీఆర్ఎస్ నుండి వదిలి ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరామని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఉపాధి కూలీలను ఆదుకోవాలి



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వసంతాపురంలో ఉపాధి హామీ కూలీలను కనీస వసతులైన తాగునీరు, ఎండ వేడికి తట్టుకునేలా టెంట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. మంగళవారం వసంతాపురంలోనీ ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. వారికి పని ముట్లు ఇవ్వాలని కోరారు. అదేవిందగా పలు గ్రామాలో గుడ్లనర్వ, లింగాసాంపల్లి, కుమ్మర గ్రామాల్లో సందర్శించి వారికి ఎండాకాలంలో సరైన వసతులు కల్పించి వారికి కూలీ కనీస వేతనం రోజు రూ.400 కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణాజీ కోరారు.

శ్రీరామ నవమికి ముస్తాబవుతున్న ఆలయాలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు చేస్తున్నారు. విద్యుత్ దీప కాంతులతో, మామిడాకుల తోరణాలతో ఆంజనేయ స్వామి, రాములవారి దేవాలయాలను అలంకరిస్తున్నారు. ఆలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తామని, భక్తులందరూ సకాలంలో ఆలయాలకు చేరుకొని శ్రీరామచంద్రులను దర్శించుకోవాలని అర్చకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పలు గ్రామాలలోని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.

మైనారిటీ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ గౌస్‌ను మంగళవారం ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల కిడ్నీ సంబంధిత ఆపరేషన్ చేయించుకుని నాగర్‌కర్నూల్‌లోని మహబూబ్ సుభాని వీధిలో గల ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్ త్వరగా కోలుకోవాలని అభిలాషించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మైనారిటీ విభాగం ఇన్చార్జి హబీబ్ ఉర్ రహమాన్, కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ కొత్త కావాలి శ్రీనివాసులు, ముస్లిం మైనారిటీ నాయకులు హబీబ్ ఖాన్, షబ్బీర్, మహబూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, పార్లమెంట్ మైనారిటీ విభాగం నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహమ్మద్ నసీర్, నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

తిమ్మాజిపేట : మండలంలోని మరికల్ గ్రామపంచాయతీ పరిధిలో అధికారులు మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ప్రధాన రహదారి సమీపంలో ఉండడంతో పాదాచారుల గ్రామస్తుల కోసం వేసవికాలంలో దాహాన్ని తీర్చేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలి వేంద్రాన్ని గ్రామ ప్రత్యేక అధికారి శివరాజ్, ఎంపీఓ బ్రహ్మాచారిలు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.

ఆర్డీటీ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే వంశీ కృష్ణ



నవతెలంగాణ-అచ్చంపేట

రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలు అభినందనీయం అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం పేదలు, చెంచు గిరిజనుల ఆరోగ్యం పట్ల, వారి పిల్లల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న సందర్భంగా ఆయన అభినందించారు. వందలాది మది పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. ఆర్థిక స్తోమత లేని పేదలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాము. దీనికి ఆర్డిటి సంస్థ పూర్తి సహకారం అందించాలన్నారు. అనంతరం ఆర్డిటి సంస్థ కు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

పాఠశాలల నిర్వహణ గ్రాంటూ

- నిధులు దుర్వినియోగం...?
- ఇదే తీరులో ఎంఆర్సీ నిధులు...!
- విచారణ చేయాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్



నవతెలంగాణ- అచ్చంపేట

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి బడి బయట ఉన్న పిల్లలను బడివైపు మళ్లించడానికి ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సీనియర్ ఉపాధ్యాయుల చేత సబ్జెక్టుల మాదిరిగా పిల్లలకు విద్యాబోధన చేస్తున్నారు. రోజు మధ్యాహ్నం భోజనం, సంవత్సరానికి నాలుగు జతల బట్టలు, ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి ఏడాది విద్యార్థుల సంఖ్యను ఆధారంగా పాఠశాలలకు నిర్వహణ గ్రాండ్ ప్రభుత్వ విడుదల చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఎంఆర్సీ మండల రిసోర్స్ సెంటర్ కేంద్రాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుంది. పాఠశాలలలో ఏముంది ఇక్కడ ఏం నిధులు వస్తాయని ఆలోచన జనానికి ఉంది. వాస్తవానికి లక్షల రూపాయలు మంజూరు అవుతున్నప్పటికీ లెక్క పత్రాలు లేకుండా ఇస్తాను సారంగా ఖర్చు చేస్తూ.. నకిలీ బిల్లు ప్రభుత్వానికి నివేదికల రూపంలో సమర్పిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలలో నిధులు ఎస్ఎంసీ కమిటీ అధ్యక్షులు, పాఠశాల హెడ్మాస్టర్‌లకు జాయింట్ అకౌంట్లో నిధులు జమ అవుతుంటాయి. ఇద్దరు కుమ్మక్కై నిధులను డ్రా చేసుకొని చేయని పనులకు, కొనుగోలు చేయని వస్తువులకు బిల్లులు చూయించినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. 1 నుంచి 30 మంది విద్యార్థులు వుంటే రూ.10వేలు మంజూరు చేయడం జరుగుతుంది. 31 నుంచి 100 లోపు విద్యార్థులు ఉంటే రూ.25వేలు, 101 నుంచి 250 మంది విద్యార్థులు ఉంటే రూ.50వేలు, ఇలా సంవత్సరానికి ఒకసారి నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 825 పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అధిక పాఠశాలలో తాగునీరు సౌకర్యం లేక విద్యార్థులు ఇంటి నుంచి ప్లాస్టిక్ బాటిల్లో తెచ్చుకుంటున్నారు. మీరు సూపర్ ఏం లేక మరుగుదొడ్లు మూత్రశాలలో వినియోగించడం లేదు. నిర్మించిన మరుగుదొడ్లు మూత్రశాలలు నిరుపయోగంగా ఉన్నాయి. క్లస్టర్ రిసోర్స్ సెంటర్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, అర్బన్ రెసిడెన్సి స్కూల్స్, జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్, కస్తూర్బా గాంధీ పాఠశాలకు సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరానికి 13 కోట్ల 84 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులను ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు, ఎస్ఎంసీ కమిటీ అధ్యక్షులు ఇష్టానుసారంగా ఖర్చు చేసి తప్పుడు బిల్లులు రికార్డుల్లో నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంఆర్సీ(మండల రిసోర్స్ సెంటర్) ప్రతి ఏడాది నిర్వహణ కింద రూ.74వేల ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుంది. జిల్లాలో 20 ఎంఆర్సీ కేంద్రాలున్నాయి. అదేవిధంగా పాఠశాల క్రీడలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. నిధుల మంజూరు విడుదల ఆలస్యం కావడంతో దీని అదునగా భావించుకున్న ఎంఆర్సీ, పాఠశాలల బాధ్యులు తప్పుడు బిల్లులు నివేదికలు పంపిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

మౌలిక వసతులకు ఖర్చు చేయాలి..



పాఠశాలల నిర్వహణ గ్రాంటు నిధుల ఖర్చుల వివరాలు పై అధికారుల విచారణ చేయాలి. విద్య సంవత్సరంలో నిధులు విడుదల చేయాలి. పాఠశాలల్లో కనీస మౌలిక వసతులకు ఖర్చు చేయాలి. వివిధ గ్రాండ్ల ద్వారా పాఠశాలలకు వస్తుంది నిధులపై అధికారుల పర్యవేక్షణ ఉండాలి. పాఠశాల అవసరాలు కోసం కొనుగోలు చేసిన వస్తువులు వాటి బిల్లులు పరిశీలించాలి.

- సయ్యద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

ఉపాధి కూలీలకు రూ.600 చెల్లించాలి

- సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలి
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్

నవతెలంగాణ -బల్మూరు

ఉపాది హామీ పని చేస్తున్న కూలీలకు రోజుకు రూ.600 కూలీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. బల్మూరు గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి కూలీల



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు వారాల నుంచి ఉపాధి హామీ పనిచేస్తుంటే కూలీ డబ్బులు అకౌంట్‌లో జమ కావడం లేదని, ఏడువారాలకు గాను ఒక వారం డబ్బులు మాత్రమే నిన్న మా అకౌంట్‌లో జమ చేశారన్నారు. ఇంకా ఆరువారాల డబ్బులు కూలీలకు చెల్లించాల్సిన అవసరం తక్షణమే ఉందని ప్రభుత్వాన్ని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం రూ.300 కూలీ చెల్లించాలని ఉన్నప్పటికీని కూలీలకు వంద రూపాయలు మించి రోజు కూలీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వంద రూపాయలు కూలీ చెల్లిస్తే నిత్యవసర వస్తువులు ఎలా కొని జీవనం గడుపుతారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటించిన రూ.300 కూలీ రోజు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. పనిచేస్తున్న ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ వైద్య అందుబాటులో ఉంచాలన్నారు. బల్మూరులో గత సంవత్సరం బల్మూరు చెరువులో పనిచేసిన కూలీలకు కూలి డబ్బులు రాలేదని కూలీలు వారికి తెలిపారు. ప్రతి సంవత్సరం డబ్బులు ప్రభుత్వం వెంటనే వారి అకౌంట్‌లో జమ చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మధు, బాబర్, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే

నవతెలంగాణ- అచ్చంపేట

నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతేనని, డబ్బుకి, మద్యానికి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా.. శవంతో సమానంమని జైహో రాష్ట్ర అధ్యక్షులు దున్న లక్ష్మీశ్వర్ అన్నారు. పట్టణంలో జై భారత్ రాష్ట్ర కార్యదర్శి పంబాల రాజు ఆధ్వర్యంలో ఓటు అమ్ముకోవద్దు. డబ్బుకి, మద్యానికి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా.. శవంతో సమానం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని పార్టీలతో సంబంధం లేకుండా పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామన్నారు. అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే భవిష్యత్తులో ఆ



నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు. ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధన ప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఓటర్ల బాధ్యతను చాటి చెపుతూ జై భారత్ ఉద్యమం ఆధ్వర్యంలో జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను తెలంగాణ వ్యాప్తంగా ఉధృతంగా చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కాశీం, ఎమ్మెస్ఎఫ్ అధ్యక్షులు మహేష్ బుక్కపురం, విజయ్ ఉన్నారు.

ఆర్.ఎస్.పవీణ్ కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ-వెల్దండ

నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలందరం పనిచేద్దామని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం సమీపంలోనీ కేఎల్ఆర్ గార్డెన్‌లో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ 18న నాగర్కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సన్నాహ




క సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని ఆయన తెలిపారు. రూ.6 వేల మందితో నియోజకవర్గంలోనీ 7 మండలాల, రెండు మున్సిపాలిటీ నుండి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు, హామీలతో గద్దెనెక్కి తెలంగాణ రాష్ట్రం ప్రజలను నట్టేట ముంచారని ఆయన ఆరోపించారు. గడిచిన 3 నెలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ప్రధానంగా రైతులకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పాలనపై అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము, ధైర్యం ఉందా అని ఆయన సీఎం రేవంత్ రెడ్డినీ ప్రశ్నించారు.సమావేశంలో జెడ్పిటీసీ విజిత రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ సత్యం, నిరంజన్, మనోహర్ రెడ్డి, గోవర్ధన్, భాస్కర్ రావు, నరసింహా, యాదగిరి, శ్రీనివాస్, తనీష్ యాదవ్, కొండల్ యాదవ్, శేఖర్, ఆనంద్ పాల్గొన్నారు.

దళిత పొలిటికల్ జేఏసీ ఏర్పాటు

నవ తెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళిత నాయకులంతా మే 13న జరుగబోవు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, దళిత పొలిటికల్ జేఏసీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా వంగూరి జయశంకర్, గౌరవ సలహాదారులుగా అవుట శ్రీనివాసులు, కో-కన్వీనర్లుగా చింత రవి, లక్ష్మీ రాజు, జెట్టి కిషోర్ కుమార్, మొలకలపల్లి వెంకటయ్యలను ఎన్నుకున్నారు. కొత్తగా ఏర్పడిన దళిత పొలిటికల్ జేఏసీకి, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ అరవింద్ చారి, బహుజన ముక్తి మోర్చా పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం విజయ్‌లు మద్దతు తెలిపారు. అనంతరం దళిత పొలిటికల్ జేఏసీ కమిటీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశాన్ని గురించి చైర్మన్ వంగూరి జయశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మారుస్తామని పలికిన పార్టీలను భూస్థాపితం చేస్తామని, దళితుల అభ్యున్నతికి పెద్దపీట వేసే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని, ఎస్సీ కార్పొరేషన్



నిధులను పక్కదారి పట్టించకుండా నిజమైన నిరుద్యోగ దళితుల అభివృద్ధికి సక్రమంగా ఖర్చు పెట్టే పార్టీలకే తమ మద్దతునిస్తామన్నారు. గత రెండేళ్ల నుండి బీఎస్పీ భావజాలాన్ని మోస్తూ, దళితులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ప్రగల్భాలు పలికిన డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, నేడు స్వార్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దొరల కాలభైరాలకు సాగిలపడ్డారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసే పార్టీలకు, దళితులు, దళిత మహిళలపైన జరుగుతున్న దాడులను, అత్యాచారాలను అరికట్టి కఠిన శిక్షలు విధించి, దళిత చట్టాలను అమలు చేసి, ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచే పార్టీలకు తమ మద్దతు ఉంటుందన్నారు.

పదేళ్లలో భారాస చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి

- భారాస ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని



చూసి, పార్లమెంట్ ఎన్నికల్లో భారాస అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగర్‌కర్నూల్ భారాస ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ కోరారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని జెడ్పీ హై స్కూల్ మైదానంలో మంగళవారం మార్నింగ్ వాక్‌లో పాల్గొని, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఆచరణ సాధ్యంకానీ అబద్ధపు హామీలిచ్చి, అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి, నయవంచన చేసిందన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చాయ్ తాగి, అంబేద్కర్ చౌరస్తాలో హమాలీ సంఘ నాయకులతో, రైతుబజార్ మార్కెట్లోని వర్తకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగారయ్యను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీటీసీ మంగి విజయ్, పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, కొత్త గంగాధర్, కరణ్ లాల్ పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులకు ఒక రోజు జైలు శిక్ష, జరిమానా

- ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా పరిసర ప్రాంతాలలో మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి జిల్లా సెకండ్ క్లాస్ న్యాయమూర్తి రామయ్య ఒకరోజు జైలు శిక్ష, రూ.2,500 జరిమానా, బస్టాండు దగ్గర అమ్మాయిలతో దురుసుగా ప్రవర్తించిన ఒకరిపై షీటీం వాళ్ళ కంప్లైంట్ మేరకు పెట్టీ కేస్ అయిన తరువాత న్యాయమూర్తి ఒకరోజు జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. పై విషయాలలో చురుకుగా ప్రవర్తించినందుకు నాగర్‌కర్నూల్ ఎస్సై గోవర్ధన్‌ను ఎస్పీ ప్రశంసించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష పడిన వారు మల్లేష్-గగ్గలపల్లి, అమ్మాయిల ఈవ్ టీజింగ్‌కు జైలు శిక్ష పడినవారు శేఖర్-తుడుకుర్తిగా గుర్తించారు. అదే విధంగా జిల్లాలో ఉన్న ఆఫీసర్స్ అందరికీ, మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులకు, బస్టాండ్‌ల దగ్గర ఈవ్ టీజింగ్‌లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ హెచ్చరిక జారీ చేశారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాసం

- 16 మందితో అవిశ్వాస ఆమోదం
- ఎక్స్ ఆఫీస్‌లో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ పురపాలక సంఘం మున్సిపాలిటీ పరిధిలో 20మంది కౌన్సిలర్లు కొనసాగుతున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ ప్యానల్ 11 మంది ఉండగా బీఆర్ఎస్ పార్టీ నుండి నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మొత్తం 15మంది కావడంతో కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం కోరారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో పోలీసుల బందోబస్తు మధ్య ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో ఎస్.శ్రీను పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసన్ సమక్షంలో చైర్ పర్సన్‌గా కొనసాగుతున్న రఘుప్రోలు విజయలక్ష్మిపై అవిశ్వాసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఛానల్ కౌన్సిలర్స్ 15మంది ఎక్స్ ఆఫీసుయో దామోదర్ రెడ్డితో పాటు మొత్తంగా 16 మంది హాజరయ్యారు. 5 మంది కౌన్సిలర్లు 17, 2, 15, 4, 20 వార్డు మున్సిపల్ చైర్ పర్సన్‌తో పాటు కౌన్సిలర్స్ గైర్హాజర్ అవడంతో మున్సిపల్ చైర్ పర్సన్‌ను వ్యతిరేకిస్తూ అవిశ్వాసం తీర్మానం ఆమోదించారు. అధికారులు మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి నూతన చైర్మన్ ఎన్నుకునేందుకు తేదీనీ ప్రకటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కొల్లాపూర్ సీఐ, ఎస్సై తదితరులున్నారు.

కాంగ్రెస్ గెలుపుకు అహర్నిశలు కృషి చేయాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్.

ఊరుకొండ : ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త అహర్ని శలు కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఇంచార్జ్ కొమ్మగోని వెంకటయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి, బాల్యలోక్య తాండాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఇన్చార్జ్ కొమ్మగోని వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన, మండల కో-ఆర్డినేటర్ విష్ణు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కో-ఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేశారు. రాంరెడ్డిపల్లి గ్రామ కమిటీలో జంగా రెడ్డి, లింగప్ప, కే.ఆంజనేయులు, అనిల్, నరసింహరెడ్డి, టి.శ్రీకాంత్, వి.ఆంజనేయులు, గువ్వ మల్లేష్, టి.గణేష్, గువ్వ పవన్, బాల్యలోక్య తాండా కమిటీలో యం.రవి, లక్ష్మణ్, హన్మంతు, తారసింగ్, కె.రవి, తిరుపతి, రమేష్, పీర్యా శంకర్, జె.పాండు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

జోగులంబ - గద్వాల

బుధవారం | ఏప్రిల్ 17, 2024 | www.navatelangana.com



పుట్టిన రోజు వేడుకల్లో 'గొంగళ్ల విజయ్ కుమార్'

నవతెలంగాణ-ధరూర్

కేటి.దొడ్డి మండలానికి చెందిన గొంగోల విజయకుమార్ హరిత హోటల్ లో జరిగిన మహేష్ కూతురు పుట్టిన రోజు కార్యక్రమానికి హాజరై నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గొంగళ్ల విజయ్ కార్యక్రమంలో కేటి. దొడ్డి మండల యువ నాయకులు అంజి, నాగరాజు, లక్ష్మయ్య, భీమన్న గౌడ్, నాగరాజు, హనుమతురెడ్డి, సారాయి వెంకటేష్, నర్సహులు పాల్గొన్నారు.

మొక్కలను రక్షించే బాధ్యత కార్యదర్శులదే



నవతెలంగాణ- ఉండవల్లి

ఉపాధి పనులు పూర్తిస్థాయిలో జరిగేందుకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన పూర్తిగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే మాస్టర్లను పరిశీలించి. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రిజిస్టర్ నమోదు చేయాలన్నారు. నర్సరీలోని రిజిస్టర్ రికార్డ్ చేయాలన్నారు. జర్మినేషన్ వర్కర్స్ డాటా పూర్తిస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ తెలిసుండాలన్నారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులను రైతుల సంబంధించిన టివి తీర్మానం ద్వారా ఎంపిక చేసి పనులను కొనసాగించాలన్నారు. పన్నుల ఎంపిక బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పైన ఉంటుందని వారు తెలిపారు. జాబ్ కార్డులను అప్డేట్ చేసే బాధ్యత కార్యదర్శులపైన ఉంటుందన్నారు. హరితహారం మొక్కలను రక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని వారు కోరారు. వీలైనంత త్వరలో ఉపాధి పనుల పైన ప్రత్యేక శ్రద్ధ సమస్యలు ఏమైనా ఉంటే మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. వాచర్ల రికార్డులను నమోదు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సమావేశం



నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలో ఎంపీడీఓ చెన్నయ్య అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాలల ప్రధానోపాధ్యయులకు, మహిళా సంఘాల ప్రతినిధులకు దిశ నిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ స్కూల్స్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా స్వయం సహాయక సంఘాల సేవల్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం, పర్యవేక్షించడం, బలోపేతం చేయడం, నిర్వహించడం, విద్యార్థులకు పాఠశాల యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటివి అందజేయడంతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులను చూసుకోవడం అంతా ఇక అమ్మ ఆదర్శ కమిటీలదే. గ్రామ సంస్థ/ఏరియా స్థాయి సమాఖ్య అధ్యక్షులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షుడిగా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమన్వయం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొండా రెడ్డి, ఏపీఓ స్వామి, ఏఈ లక్ష్మన్న, ఏపీఎం సాంబశివుడు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యయులు, ఎస్‌జీహెచ్ సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

వాసవి మాత దయ ఉంటే ఎంపీగా గెలుస్తా


- పూరి సురేష్ శెట్టి



నవతెలంగాణ-మల్దకల్

మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవత అనుగ్రహం ఉంటే తాను మహబూబ్‌నగర్ ఎంపీగా గెలుస్తానని వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి అన్నారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంను సందర్శించిన సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రస్తావనలో మహబూబ్‌నగర్ ఎంపీ స్థానానికి ఇండిపెండెంట్‌గా పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మల్దకల్ ఆర్యవైశ్య సోదర సోదరీమణులను కలవడానికి రావడం జరిగిందనీ మల్దకల్ ఆర్యవైశ్యులు మహబూబ్‌నగర్ సెగ్మెంట్‌లో మన ఆర్యవైశ్యులకు తనను సపోర్ట్ చేయమని ఆర్యవైశ్యులను వేడుకున్నారు. దానికి సానుకూలంగా స్పందించిన ఆర్యవైశ్యులు రాజకీయ ప్రస్తావనలో ఎలాంటి సహాయ సహకారాలు కానీ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా సేవాసమితి అధ్యక్షులు మనసాని నాగరాజు, మల్దకల్ పట్టణ అధ్యక్షులు బాదం శ్రీనివాసులు, మల్దకల్ మండల అవోపా అధ్యక్షులు నరహరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జి.రామయ్య, పళ్ళ వెంకటేశ్వర్లు, నీలిపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పచార, ర్యాలీ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-గట్టు

గట్టు మండలం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో జెడ్పీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి, అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొననున్నారు. కావున ప్రతి ఒక్క మండలంలోని సభలను విజయవంతం చేయాలని కోరారు.

టెన్నిస్ కోర్టు ప్రారంభం

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ ఆవరణలో కొత్తగా నిర్మించిన టెన్నిస్ కోర్టును కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్ సమక్షంలో డీఐజీ ఎల్ఎస్. చౌహన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మనిషిని మానసిక ఉల్లాసంగా ఆయురారోగ్యాలతో ఉంచుతాయని, కొన్ని రోగాల బారిన పడకుండా జీవితాంతం మంచి జీవితా న్ని గడుపుటకు తోడ్పడతాయని డీఐజీ తెలిపారు. ఎస్పీకి, క్రీడల పట్ల మంచి అనుభూతి ఉన్నందున టెన్నిస్ కోర్టును నిర్మించారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి : మల్లురవి

నవతెలంగాణ - ఉండవల్లి



తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధిస్తుందని నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. మంగళవారం రోడ్డు షోలో భాగంగా మానవపాడు నుంచి అమరవాయి వరకు రోడ్ షో నిర్వహించారు. రోడ్డు షో ముగింపులో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ కూడా చేస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా నేను పోటీలో ఉన్నానని గెలిపిస్తే నాగర్‌కర్నూల్ సమస్యలను పార్లమెంటులో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నడిగడ్డ ప్రాంతంలోని రైతాంగ సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పెనుమూల రేవంత్‌రెడ్డితో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాగునీటి కోసం రైతాంగం పడుతున్న ఇబ్బందులు గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంచార్జి సంపత్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ సరిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

పురపాలికల్లో తాగునీటి సరఫరాకు చర్యలు : కలెక్టర్



నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు సరఫరా సక్రమంగా జరిగేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలాయంలోని కాన్ఫరెన్స్ హాలులో తాగునీటి సరఫరాపై మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ ఈఈలు, డీఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే రెండు మాసాలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ, నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలన్నారు. ప్రతి వార్డులో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని, అవసరం మేరకు స్థానికంగా ఉన్న హ్యాండ్ పంపులు, బోర్వెల్ మోటార్లకు మరమ్మతులు చేయించి అట్టి నీటిని వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టి తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

ఈ సందర్భంగా ఇప్పటి వరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ బల్క్ వాటర్ అవసరం మేరకు సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఈఈ గ్రిడ్ భీమేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, డీఈలు, ఈఈలు పాల్గొనారు.

మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలి : కలెక్టర్



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి జూన్ మొదటి వారంలో పూర్తి చేయాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులతో మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో గుర్తించబడిన 460 ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకొనే విధంగా చేపట్టవలసిన సుందరీకరణ పనులను వెంటనే చేపట్టి జూన్ మొదటి వారంలో పూర్తి చేయాలన్నారు. ఇందులో 160 పాఠశాలలు మన ఊరు మనబడి క్రింద చేపట్టాల్సిన పనులు కూడా ఉన్నాయని, ఇట్టి పనులను కూడా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే అవసరమైన పనులను కూడా గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల మరమ్మతులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ లాంటి మౌలిక వసతు ల పనులను వేగవంతం గా చేపట్టి పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన పనులకు అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేశామన్నారు.

మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి పనులన్నింటినీ నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఓ నర్సింగరావు, పంచాయతీరాజ్ ఈఈ విజయ్ కుమార్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీ వోలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యా యులు, ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఓలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాలు : సీఐటీయూ



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

సంఘటిత, అసంఘత రంగంలో ఉన్న కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి పోరాటాలు చేసినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన గద్వాల మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటిత రంగం అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని కనీస వేతనాల కోసం పని ప్రదేశాల మౌలిక సదుపాయాల కోసం అధికార వేధింపులకు వ్యతిరేకంగా వారి ఉద్యోగ భద్రత కోసం కార్మికులు సంఘటితంగా ఉండి ఐక్యంగా పోరాటాలు చేసినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్మిక వర్గాన్ని సంఘటితం కాకుండా ప్రభుత్వాలు కులాల పేరుతో మతాల పేరుతో ప్రాంతాల పేరుతో వారిని వేరుపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం, పాలకులు చేసే ఈ విచ్ఛిన్నకర విధానాలను అర్థం చేసుకొని కార్మిక వర్గ పోరాటాలలో ముందు నిలవాలని కోరారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉంటే పాలకుల ఆటలు సాగవు అని అందుకే ప్రజల మధ్య వివిధ రకాల విభేదాలు సృష్టించి కార్మిక వర్గ పోరాటాలను అణచివేస్తున్నారన్నారు. కార్మిక వర్గం తాను కష్టపడి సృష్టించిన సంపదపై హక్కును కోల్పోతున్నదని, సంపాదన సృష్టించిన కార్మిక వర్గానికి ఆ ప్రతిఫలాలు దక్కకుండా ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు దేశంలోని సహజ వనరులను ధారా దత్తం చేస్తున్నారని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసే కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం గద్వాల మండల కమిటీని 22 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పేర్ నరసింహ, ఉపాధ్యక్షులుగా మోహనదేవి, పద్మ, బాలరాజ్, నరేష్, విష్ణు, సహాయ కార్యదర్శులుగా భాగ్య, మాధమ్మ పద్మ, రామకృష్ణ, కోశాధికారిగా తిమ్మప్ప, మరో 10 మందిని కమిటీ సభ్యులుగా మొత్తం 22 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటరామయ్య బాలు వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

మద్యం, డబ్బు అక్రమ రవాణాపై నిఘా : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంట్ ఎన్నికల కోడ్‌లో బాగంగా జిల్లాలో, సరిహద్దులో మద్యం, నగదు అక్రమ రవాణాపై నిఘా ఉంచి పట్టుకోవాలని, ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయిన ప్రతి కేసుల్లో సాక్ష్యాలను సేకరించి పకడ్బందీగా విచారణ చేపట్టాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో సర్కిల్ వారిగా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేర సమీక్షలో ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్‌కు గల కారణాలను తెలుసుకొని, అవసరమైన చర్యలు చేపట్టి అరెస్టు చేయవల సిందిగా అధికారులను ఆదేశించారు. నమోదైన కేసులలో కొన్ని కేసులు ఇంకా యూఐలో ఉండటానికి గల కారణాలను పరిశీలించారు. యూఐ కేసులకు అవసరమైన డీఎన్ఏ, ఎఫ్ఎస్ఎల్, మెడికల్ రిపోర్ట్స్‌ను పెండింగ్ ఉంచకుండా వెంటనే తీపించుకొని కోర్టులో చార్జీ షీట్ వేయాలని సూచించారు. కేసులలో విచారణలో అవసరమైన క్లూస్‌ను, ప్రతి సాక్ష్యాన్ని సేకరించాలని ఆదేశించారు. కేసుల విచారణకు సంబంధించి ప్రతి అంశం పేపర్‌లో పొందుపరచి రికార్డు చేసి ఉండాలన్నారు. మిస్సింగ్, ప్రాపర్టీ, రోడ్డు ప్రమాదాల కేసుల ఫైల్స్‌ను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌ల వారిగా ప్రతి కేసు ఫైల్‌ను పరిశీలించి వాటికి అవసరమైన క్లూస్‌ను సేకరించుట, రిపోర్ట్‌లు పెండింగ్ లేకుండా తెచ్చుకొనుట గురించి, స్టేషన్ రికార్డ్స్ అప్డేట్ చేయుట గురిం చి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలో, జిల్లా సరి హద్దులో మద్యం, నగదు అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందీ నిఘా ఉంచి పట్టుకోవాలని, చెక్‌పోస్టులలో నిరంతర తనిఖీలు చేయడంతో పాటు నది తీరా ప్రాంతాలలో బ్లూ కోల్ట్ సిబ్బందితో నిఘా పెంచాలని ఆదేశించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టు బడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును డిస్ట్రిక్ట్ రిడ్రీసల్ కమిటీకి అప్పగించాలని తెలిపారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలన్నారు. గ్రామాలలో సిబ్బంది రెండు రోజులకు ఒక సారి తిరుగుతూ గ్రామ సమచారంతో పాటు అక్రమ రవాణపై నిఘా ఉంచాలన్నారు. నేర నియంత్రణ కు, నేర చేదనకు ఎంతగానో ఉపయోగ పడే సీసీ సిమారాలను నేను సైతం, కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలియజేసి గ్రామాలలో, పట్టణ కాలనీలలో ప్రజలతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి వాటినీ ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. అలాగే బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, ఎలోప్మెంట్ కేసులపై కమ్యూనిటీ ప్రోగ్రామ్‌లు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయలన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఫ్రిజ్ అయిన ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్‌లో ఉంచి కోర్టు అనుమతీ ద్వారా భాదితులకు అందజేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయలని, రోజు వారిగా సిబ్బంది విధులను రికార్డ్ చేసే జనరల్ డైరీను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ప్రాపర్టీ కేసుల చేదనకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, వాటికి అవసరమైన అన్ని రకాల క్లూస్‌ను సేకరించి త్వరగా చేసించాలని అన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...

తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీకల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపోందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీకల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని, దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయా లకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ సూచించారు. సమావేశంలో డీఎస్పీ కె.సత్యనారాయణ, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్పీ సత్తయ్య, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సీఐలు భీమ్ కుమార్, రవి బాబు, కె.ఎస్.రత్నం, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, డీసీఆర్బీ, ఐటీ, విభాగాల ఎస్సైలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి చెందాలి

- మౌలిక వసతుల కోసం వెంటనే చర్యలు తీసుకోవాలి
- మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి

నవతెలంగాణ - ఉండవల్లి

ప్రభుత్వ పాఠశాలలు విద్యా కమిటీ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందేందుకు చర్యలు తీసుకోవాలని అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మనపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి శివప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేనియెడల విద్యా కమిటీ చైర్మన్‌ల సహాయంతో మౌలిక వసతులు మరమ్మతులు చేయించి బిల్లులు పొందేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. రూ.25వేల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మౌలిక వసతిలో పనులు చేయించి నేరుగా సొమ్ము డ్రా చేసుకోవచ్చని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, ఫ్లోరింగు వాషింగ్ తదితర వంటి చిన్న చిన్న సమస్యలుంటే వెంటనే సమస్యలు పరిష్కరించుకోవాలని పంచాయతీరాజ్ ఏఈ సంపత్ కుమార్ తెలిపారు. లక్షల్లోపు పనులు ఉంటే మండల అభివృద్ధి అధికారి సహకారంతో ఎంపీ రికార్డు అనంతరం నిధులు డ్రా చేసుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు అమ్మ అభివృద్ధి పాఠశాలలు కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే ఎంపికైన విద్యా కమిటీ చైర్మన్‌లు పాఠశాల సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. పాఠశాలలోని విద్యా బోధనలు మధ్యాహ్నం భోజనం పరిశుభ్రత తదితర వాటిపై దృష్టి కేంద్రీకరించాలని వారు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులకు బడులు ఓపెనింగ్ అయ్యే నాటికి దుస్తులు అందజేయాలని, అందుకు మహిళా సంఘం సభ్యులు కుట్టేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుపోయినట్లు వార్త తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హేయ్ పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయులు, విద్య కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.



నిర్బంధాలతో ప్రజా వ్యతిరేకతను ఆపలేరు

- సీనియర్ న్యాయవాది మధుసూదన్ బాబు

జోగులాంబ గద్వాల : నిర్బంధాలు అణచివేతలతో ప్రజా వ్యతిరేకతను ఆపలేరని ప్రముఖ సీనియర్ న్యాయవాది మధుసూదన్ బాబు అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ప్రముఖ పాత్రికేయుడు ప్రబీర్ పురకాయస్థ రచించిన అలుపెరగని పోరాటం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రశ్నిస్తున్న నిలదీస్తున్న అభ్యుదయవాదులు మేధావులపై అక్రమ కేసులు పెట్టి చెరసాలలో బంధిస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నందుకు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రశ్నించడంతోనే ప్రజాస్వామ్య సార్థకత ఉంటుందని, అటువంటిది ప్రశ్నించే గలాలను అక్రమంగా దాడులు చేసి నిర్బంధించడం కేంద్ర ప్రభుత్వ అసహాయతకు నిదర్శనమన్నారు. ప్రశ్నిస్తున్న నిలదీస్తున్న వ్యక్తులపై వ్యవస్థలపై చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థల దాడులు సరికాదన్నారు. ఈ అక్రమ నిర్బంధాలు అణచవేతలు ప్రజా వ్యతిరేక తను ఎన్నటికీ ఆపబోవని ప్రజలు ఐక్యంగా ఉండి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకట స్వామి, వివి.నర్సింహా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రా ములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు, దళిత ఐక్య వేదిక కన్వీనర్ ఆర్.మోహన్, బహుజన రాజ్య సమితి నాయకులు వినోద్, తెలంగాణ రైతు సంఘం గోపాల్ రావు, 104 ఉద్యోగుల సంఘం బీచుపల్లి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గట్టన్నా, సీఐటీయూ ఉపాధ్యక్షులు ఉప్పేర్ నర్సింహా, రాజేష్, సవరన్నా స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీరామనవమి ఉత్సవాలు

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో నేడు శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ వాడలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, మాధవరం రోడ్డుకు గల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీరామనవమి పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నుల పండుగగా జరిగే శ్రీరామ కళ్యాణోత్స వాన్ని తిలకించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

శాంతి భద్రతల పరిరక్షణకే కవాతు



నవ తెలంగాణ - క్రిష్ణా

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించనున్నట్లు కృష్ణ ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చేగుంట, ఐనాపూర్ గ్రామాలలో పోలీసులు,కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించా మన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాలమ్మకు నివాళి

నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని పెద్ద పొర్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీ బాలమ్మ మృతదేహానికి మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పూలమాలల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మక్తల్ ఉట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

యువతను రైతులను ఆదుకోవాలి

మక్తల్ :ఖానాపూర్ కర్ని చిట్యాల గ్రామాల్లో పర్యటన చేస్తూ యువతను రైతులను ఆదుకోవాలని రామలింగం అన్నారు. అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి ఈరోజు వరకు ఒక గ్యారెంటీని మాత్రమే ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి మిగతా ఐదు గ్యారెంటీలను తుంగలో తొక్కిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం పాలమూరు పార్లమెంటు సీటు ఎక్కడ ఓడిపోతానేమోనని భయంతో ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తానని చెప్పి ఆశ చెప్పి ఓట్లు దండుకోవడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడని రామలింగం ఆగ్రహ వ్యక్తం చేశారు.రాబోవు పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మారుతి, రఘు, కృష్ణ, నరసింహా మూర్తి, శ్రీనివాసులు ఉన్నారు

టీపీసీసీ ప్రచారకమిటీ కన్వీనర్‌కు కలిసిన జాయింట్ కన్వీనర్

ఊట్కూర్ : మాజీ పార్లమెంట్ సభ్యుడు,టీపీసీసీ ప్రచారకమిటీ కన్వీనర్ మధూ యాష్కీ గౌడ్ అమ్మ నిన్న హైదరాబాద్, హయత్‌నగర్ లోని వారి ఇంటి దగ్గర మరణించారు. విషయాన్ని తెలుసుకొన్న టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి మధూ యాష్కీ గౌడ్ ఇంటికి వెళ్లి వాళ్ళ మాతృమూర్తి గారికి శ్రద్ధాంజలి ఘటించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరడం జరిగిందని టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి తెలిపారు

నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేయండి



మక్తల్ :పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 19 తారీఖు నాడు మహబూబ్ నగర్ పట్టణంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్లా వంశీ చంద్ రెడ్డి గారి నామినేషన్ దాఖలు చేయడానికి స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నాట్లు తెలిపారు, కావున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ పెద్ద ఎత్తున విచ్చేసి నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేయాల్సిందిగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి లోకి నర్వ జడ్పీటీసీ

నర్వ:మక్తల్ నియోజకవర్గం నర్వ మండల జడ్పిటిసి గవిని జ్యోతి కిరణ్ ప్రకాష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పారు.సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సీఎం సభలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నర్వ మండల జడ్పిటిసి గవిని జ్యోతి కిరణ్ ప్రకాష్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సీఎం రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ లపై ప్రజలు నమ్మకం కోల్పోయారు అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలను గెల్చుకోబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసమే చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి వంశి చందు రెడ్డి గెలుపుకుసహాయ శక్తుల కృషిచేస్తామనిజడ్పీటీసీ దంపతులు పేర్కొన్నారు.

బండారు కార్యక్రమంలో ఎమ్మెల్యే

ఊట్కూర్:మండల పరిధిలోని: చిన్నపొర్ల గ్రామంలో మంగళవారం కుర్వ యాదవుల బండారు మహోత్సవ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి స్థానిక నాయకులు కురువ యాదవుల కులస్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతల బోనాలు

ఊట్కూర్ :మండల పరిధిలోని మొగ్దుంపూర్ గ్రామంలో ఘనంగా గ్రామ దేవతల బోనాలు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం వేసవికాలంలో మొదటి పంటగా. వరి కోతలు మొదలు రోజు. గ్రామం లో ఉన్న ఊర లక్ష్మమ్మ, మైసమ్మ, గజాలమ్మ.. గ్రామ దేవతలకు గ్రామ ప్రజలందరూ వన బోనాలుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతీ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఎన్నిక

నవ తెలంగాణ క్రిష్ణా

క్రిష్ణా మండలం ఖాన్ దొడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని మంగళవారం నియమించారు. కమిటీ కన్వీనర్ గా పాఠశాల హెచ్ఎం దండు శేఖర్, కమిటీ చైర్ పర్సన్ గా దుకాణం సరస్వతి మరియు తరగతికి ముగ్గురు చొప్పున విద్యార్థుల తల్లిదండ్రులను సభ్యులగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తదనంతరం వారికీ వారి యొక్క విధులు భాధ్యతలైన పాఠశాల నిర్వహణ, విద్యార్థుల నమోదు, నిలకడ, మౌలిక వసతుల ఏర్పాటు, చదువు, పాఠశాల అభివృద్ధి తదితర అంశాలను వివరించడం జరిగింది. ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువా పూలమాలతో సన్మానించారు, ఈ సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు పరమార్శ

నవ తెలంగాణ ఊట్కూర్

మండల పరిధిలోని అమీన్ పూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ అనసూయమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి మృతురాలి కుటుంబానికి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

శ్రీరామనవమి పండగ శుభాకాంక్షలు: ఎస్పీ



నారాయణపేట టౌన్ :శ్రీరామనవమి పండగ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పేట జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీరామనవమి పండగ సందర్భంగా ప్రజలంతా శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని కోరారు.జిల్లా పరిధిలో మొత్తం 69 చోట్ల కళ్యాణం,రథోత్సవాలు, శోభయాత్రలు చేయుచున్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులకు టెలికా న్ఫరెన్స్ నిర్వహించి ఆయా పోలీసు స్టేషన్ పరిధిలో పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బైక్ ర్యాలీ, శోభాయా త్ర నిర్వహించే సమయంలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అవసరమైన చోట్ల పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆర్గనైజర్స్ ముందుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాలం టీర్లను ఏర్పాటు చేసుకోవాలని,ముందస్తు ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి పండగను శాంతియుతంగా జరుపుకునే విధంగా చూడాలని ఎస్పీ తెలిపారు.ప్రజలంతా భక్తి శ్రద్ధలతో కులమతాలకు అతీతంగా సామరస్యంగా తమ పండుగలు జరుపుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదని సోషల్ మీడియా పై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

సర్వే నంబర్ 1ని ఆర్టీసీ అధికారులు పరిశీలన



- హైకోర్టు W P NO 8997/2024
- పట్టదారులు ఆర్‌టి సి అధికారులకు డాక్యుమెంట్లు అందజేత

నవతెలంగాణ- మరికల్

మరికల్ మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న సర్వే నంబర్ 1ని నారాయణపేట జిల్లా మహబూబ్నగర్ జిల్లాలకు సంబంధించిన ఆర్టీసీ అధికారులు పరిశీలించారు.సర్వే నంబరు ఒకటిలో గతంలో భూములు కొనుగోలు చేసిన మరికల్ గ్రామానికి చెందిన యజమానులు కే.లక్ష్మయ్య, భీమ్ రాజు, పురుషోత్తం రెడ్డి, డాక్యుమెంట్ కొనుగోలు రిజిస్ట్రేషన్ కాపీలను అధికారులకు అందజేశారు సర్వే నంబర్ 1/ఆ, భూమికి సంబంధించిన ఆధారాలు I.A.No 256/2000, O.S.No 57/2000, నాయస్థానం కనుగుణంగా ఉండి,2019 సంవత్సరంలో డిగ్రీ పొంది ఉన్నమని తెలిపారు .డాక్యుమెంట్ నెంబర్ 145/1999 సంవత్సరంలో141 గజముల భూమి కొనుగోలు చేశామని లక్ష్మయ్య తెలిపారు.దానికి సంబ ంధించిన లింకు డాక్యుమెంట్ల సర్వే నంబర్ 1/ఆ పట్టాదారు కలగంటి చన్ బసప్ప వారి నుంచి ప్రమీలా భాయ్ లింక్ డాక్యుమెంట్ 802/1980 లో కొనుగోలు చేశాడని తెలిపారు. హైకోర్టు W P NO 8997/2024 కేసు ఇచ్చిన ఆదేశాల ప్రకారం గ్రామపంచాయతీ ,రెవెన్యూ, ఆర్టీసీ ,పోలీసు అధికారులు, వారికి సంబం ధించిన వారు ప్రవేశించరాదని హైకోర్టు ఆడర్ ఉందని లక్ష్మయ్య తెలిపారు. పట్టాదారు శ్వేత మాట్లాడుతూ మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ కోర్టు నుంచి C M A. 16/2013 ఇంజక్షన్ ఆర్డర్ తేదీ17-04-2015, నారాయణపేట డిస్టిక్ కోర్ట్ నుండి I.A. NO 01/2023 న్యాయస్థానానికి అనుగుణంగా 2024 సంవత్సరంలో డిగ్రీ పొంది ఉన్నామని పట్టాదార పురుషోత్తం రెడ్డి ఆర్టీసీ అధికారులకు ఈ భూమి సంబంధించిన కోర్టు జిరాక్స్ కాపీలను ఆర్టీసీ అధికారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 22/2012 కేసుకు సంబంధించిన పురుషోత్తం రెడ్డి , రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 225/2008, 176 గజాలు ,మరియు భీమరాజు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 2732/2009, 167 గజాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కలవని తెలిపారు.

ఆర్టీసీ అధికారులకు కోర్టు నకల్ కాపీ ఇవ్వడం జరిగింది పట్టాదారు తెలిపారు. అదేవిధంగా సర్వే నంబరు 1/ ఆ లో భూమిని కొనుగోలు చేసిన యజమాని కే.లక్ష్మయ్య హైకోర్టు నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం సూచిక బోర్డును అట్టి స్థలంలో ఏర్పాటు చేశారు. హైకోర్టు ఆదేశించిన సూచిక బోర్డులో మండల రెవెన్యూ అధికారులు గానీ, పోలీసు అధికారులు గానీ, గ్రామపంచాయతీ అధికారులు కానీ ఇట్టి స్థలం దగ్గరకు వెళ్ళకూడదని హైకోర్టు పరిధిలో ఉందని ఆదేశాలు జారీ చేసినట్లు బోర్డులో సూచించారు. అట్టి భూమిలో బోర్డును ఏర్పాటు చేశారు.



ఉపాధి కూలీలకు రూ. 600 ఇవ్వాలి



- అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు రోజుకు 600 రూపాయలు కూలి పెంచి ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ సలీం జిల్లా ఉపాధ్యక్షులు వై చెన్నప్ప సహాయ కార్యదర్శి కనకరాయుడు అన్నారు. మండల కేంద్రంలోని ఊట్కూరు పెద్ద చెరువులో ఓంద్రు మట్టి తవ్వకం చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలను అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఏ. సలీమ్ జిల్లా ఉపాధ్యక్షులు వై. చెన్నప్ప సహాయ కార్యదర్శి కనకరాయుడు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిస్థితులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు ఉద్దేశించి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పెద్దచెరువులో సుమారు రోజు 250 మంది ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు లేవు తాగునీరు లేక చిన్న చిన్న ప్లాస్టిక్బాటిలలో పట్టుకొని తీసుకురావడం వల్ల ఒకేసారి దాహం తీరుతుందన్నారు. మళ్ళీతాగాలన్న నీరు నీళ్ల దొరకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పని స్థలాల్లో కూలీలకు దగ్గరికి వచ్చి పరిస్థితిని సమీక్షించిన ఉపాధి హామీ అధికారులు మండల, జిల్లా స్థాయి అధికారులు త్రాగునీటి సౌకర్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు. ఓఆర్ఎస్ పాకెట్లు, మెడికల్ కిట్లు, టెంట్లు, అందుబాటు లో లేవు. గడ్డపారలు ఇతర పని ముట్లు లేవని పేర్కొన్నారు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కోపులు తవ్వి మట్టిని తీసి ట్రాక్టర్ లోడింగ్ వేస్తున్నారు. నాలుగు వారాలుగా ఇదే పనిని నిరాటకంగా చేస్తున్నారన్నారు .ఒక వారం పనిచేసిన దానికి కూలి చెల్లించారని అందులో 80, వంద రూపాయలు వరకు కూలి పడిందని కూలీలు తెలిపారన్నారు. ఇంకా 3 వారాల పనిచేసిన కూలికి డబ్బులు రాలేదని తెలిపారన్నారు కూలి చెల్లింపులో అనేక అవ రోధాలు ఎదురవుతున్నాయని సరళతరం చేయాలన్నారు ప్రతి వారం చెల్లింపులు అయ్యే విధంగా విధానాన్ని అమలు చేయాలన్నారు ఏడాదికి 200 రోజులు పని దినాలను ప్రతి జాబ్ కార్డు ఉన్నవారికి వర్తింపచేయాలన్నారు ఇంటికి పనికి మూడు కిలోమీటర్ల దూరం అవుతున్నదని దీనివల్ల ఇబ్బంది కలుగుతున్నది. ఉపాధి హామీ కూలీలకు వేసవి లో కూలీలు పనిచేయడం వల్ల గతంలో వేసవి అలవెన్స్ కలిపి కూలీ చెల్లించేవారు ప్రస్తుతం అలవెన్స్ ఇవ్వటంలేదన్నారు. మేటీల క్షేత్ర సహాయకుల సరైన వేతనం చెల్లించకుండా వెట్టి చేయించుకుంటున్నారని ఆరోపించారు. అందరికీ వేతనాలు పెంచాలని, కొలతలతో సంబంధం లేకుండా కూలీలందరికీ రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.జీవన భద్రతకి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ 25 లక్షలు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూప్ లీడర్లు మేటీలు సీనియర్ మేటి భీమశంకర్ గౌడు, బసిరెడ్డి, సుధాకర్, అనిల్ అనంతరెడ్డి ,దశరథ్ జగన్నాథ్ రెడ్డి మహిళా కూలీలు మణెమ్మ రోషణమ్మ నరసింగమ్మ తాహెరా బేగం, తదితరులు పాల్గొన్నారు

వాకిటి శ్రీహరికి మంత్రి పదవి హామీపై హర్షం ..?



మక్తల్ :మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం ఉదయం పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మక్తల్ ఎమ్మెల్యే , ముదిరాజ్ ముద్దుబిడ్డ గౌ" శ్రీ వాకిటి శ్రీహరికి ఆగస్టు 15 వతేదీలోగా మంత్రి పదవి రాబోతుందని చెప్పడంతో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అందరూ ఆనందం వెల్లిబుచ్చుతున్నారని తెలిపారు. రాష్టంలోనే ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యే, జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో అండదండగా నిలిచారని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ముదిరాజులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున మెదక్ నుంచి నీలం మధు ముదిరాజ్ బరిలో ఉన్నారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ముదిరాజులకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని, దీంతో ముదిరాజులు పెద్ద మొత్తంలో అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి భరోసా ఇస్తుందని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏ కు మార్చే ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభిస్తే... ఎక్కువ స్థాయిలో నిధులు రాబట్టుకొని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముదిరాజులతోపాటు ఇతర అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కోసం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్న పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డికి నేతలు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో నేతలు బి.గణేష్ కుమార్, రాజప్ప గౌడ్,కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ. రవికుమార్, మందుల నరేందర్, గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్ ,బోయ వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మన్న, వాకిటి శ్యామ్ ,వసుల రంజిత్ రెడ్డి ,నూరుద్దీన్, శాలం, శంషాద్దీన్, తలి శివకుమార్, మంజూరుఇలాహి, నరసింహులు గౌడ్, కల్లూరి గోవర్ధన్, రవికుమార్,నాగరాజ్,అసమర్దీన్, ఫయాజ్, మిస్కిన్ నాగరాజు, చందాపురం నరసింహులు, లక్ష్మన్న, రాములు, లక్ష్మన్న, బోయ నరసింహ, సాదిక్, పెద్దింటి మల్లేష్, నరసింహ, సురేష్, వెంకటేష్, శ్రీ యల్, గొల్లపల్లి సూర్యకుమార్, నరేష్, అఫ్రోజ్, పంచలింగాల నాగేష్, హోటల్ నయోమ్ ,అత్కూరు వెంకట్ రెడ్డి, వడ్డే బాలరాజ్, దీపక్, మాల కట్టే రాములు, శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట పట్టణ శివారులో గల సింగారం చౌరస్తా దగ్గర భారత రాష్ట్ర సమితి పార్టి కార్యాలయ ఆవరణలో మంగళవారం నారాయణపేట నియోజకవర్గం కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలనే నానుడి వాస్తవాన్ని గ్రహించి పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నెరవేరుతున్నాయా లేదా అని ఓటర్లను అడిగి తెలుసుకోవాలని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత ఆరు గ్యారెంటీలు అమలు కానిచో బిఆర్ఎస్ పార్టీ కి కారు గుర్తుకు ఓటు వేసి మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 25 రోజుల్లో కష్టపడి పని చేస్తే విజయం మనదేనని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం అవివేకం అని అన్నారు. పార్టీ నుండి వెళ్లే వారిని వెళ్లనివ్వండి, ఎవరు అధైర్య పడకూడదని అన్నారు. వివిధ నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షులు మాజీ శ్యాసన సభ్యులు యస్.రాజేందర్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల నుండి వచ్చిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు హాజరయ్యారు.

డయాలసిస్ సెంటర్ ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మక్తల్

మక్తల్ ఎమ్మార్వో ఆఫీస్‌కి వచ్చినా అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ గారికి మక్తల్ ప్రాంతంలో 72 మంది పైగా డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని వారందరూ డయాల సిస్ చేయించు కోవడానికి మహ బూబ్నగర్, నారాయణపేట వంటి పట్టణాలకు వెళ్లలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అందుచేత మక్తల్ కేంద్రంలోనే డయాలసిస్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని... ఇప్పటికే ఈ విషయంపై పలుమార్లు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందజేసిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యాన్ని వీడి ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ కోరారు.

పార్వతీ పరమేశ్వరుడి జాతర గోడపత్రిక ఆవిష్కరణ

నవ తెలంగాణ- క్రిష్ణా

మండలంలోని చెగుంట గ్రామములో వెలసిన శ్రీ పార్వతి పరమేశ్వరడి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి 23వ తేదీ వరకు కొనసాగనున్నాయని, డాక్టర్ క్షీరాలింగేశ్వర స్వామిలు తెలిపారు, మంగళవారం జాతర మహోత్సవం పురస్కరించుకొని గోడపత్రిక విడుదల చేశారు. వచ్చిన భక్తులకు త్రాగునీరు వసతితో పాటు అన్నదానం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అర్చకులు తెలిపారు.

నేడే శ్రీరామ నవమి

- శ్రీరామ నవమి విశిష్టత
- ముస్తాబైన ఆలయాలు
- రాములోరి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ- నర్వ

శ్రీరామనవమి సందర్భంగా నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని లంకాల్ ,రాంపూర్ , పెద్ద కడుకూర్, కల్వాల్,యాంకి, పాతర్ చేడ్,ఉందే కోడ్ రాయికోడ్ గ్రామాల్లో ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాలకు విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. నేడు నిర్వహించే రాములోరి కళ్యాణానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను చేశారు. 'నేడు శ్రీరామ నవమి.శ్రీ రామ నవమి అంటే శ్రీరాముడు జన్మించిన రోజు. చిత్ర శుద్ధ నవమి రోజున కౌసల్య శ్రీరాముడికి జన్మనిచ్చింది. ఈరోజున రాముడిని భక్తితో పూజిస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఈరోజున సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీ రాముడి జన్మదినమైన చైత్రశుద్ధ నవమిని హిందువులు అత్యంత వేడుకగా జరుపుకుంటారు. రాముడు మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తంలో జన్మించాడు. పద్నాలుగేళ్ల అరణ్యవాసం తర్వాత అయోధ్య చేరుకున్న రాముడికి పట్టాభిషేకం కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని భక్తుల నమ్మకం. శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ రోజే కావడం విశేషం. ఈ నేపథ్యంలో శ్రీరామ నవమి రోజున అంగరంగ వైభవంగా సీతాముల కళ్యాణం జరుపుతారు.ఈ రోజు పానకం, వడపప్పు పంచిపెడతారు.

శ్రీరామ నవమి విశిష్టత : దశావతారాల్లో ఏడవ అవతారంగా, రావణ సంహరనార్థమై, శ్రీరాముడు వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారం నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12గంటలకు జన్మించారు. ప్రతి సంవత్సరం ఈ రోజునే శ్రీరామనవమిని పండగలా జరుపుకుంటాం.శ్రీరాముని జన్మదినమైన చైత్రశుద్ధ నవమి నాడు "శ్రీ రామ నవమి"గా పూజలు జరుపుకుంటుంటాం. దేశవ్యాప్తంగా రామునికి పూజలు జరుగుతాయి. శ్రీరామనవమి రోజున వీధులలో పెద్ద పెద్ద తాటాకు పందిళ్ళు వేసి,



సీతారామ కళ్యాణం చేస్తారు.

తయారీ విధానం : ముందు బెల్లాన్ని మెత్తగా కొట్టుకుని.. నీళ్ళలో కలుపుకోవాలి. బెల్లం మొత్తం కరిగాక.. పలుచని క్లాత్‌లో వడకట్టాలి. ఇందులో మిరియాలపొడి, శొంఠి పొడి, ఉప్పు, యాలకల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. అంతే పానకం సిద్ధమైనట్లే.

అలాగే వడపప్పు ఎలా చేయాలంటే..? కావలసిన పదార్థాలు: పెసరపప్పు - కప్పు, కీరా - ఒక ముక్క, పచ్చిమిర్చి - 1 (తరగాలి), కొత్తిమీర తరుగు- టీ స్పూన్, కొబ్బరి తురుము -టేబుల్ స్పూన్, ఉప్పు - తగినంత

తయారీ విధానం: పెసరపప్పును నాలుగు గంటలు నీళ్లలో నానబెట్టాలి. నీటిని వడకట్టేసి, పప్పు ఒక గిన్నెలో వేయాలి. దాంట్లో కీరా తరుగు, పచ్చిమిర్చి, కొత్తిమీర, కొబ్బరి, ఉప్పు వేసి కలపితే వడపప్పు రెడీ అయినట్లే. ఈ ప్రసాదాలను స్వామివారికి నివేదన చేసి భక్తులకు వితరణ చేయాలి.